https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే చాటింపు

సారథ్యంలో

తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 43 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శుక్రవారం,నవంబర్,13, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



ప్రెస్ రిలీజ్‌ల కాలం పోయింది..

ఇప్పుడంతా ఇన్‌స్టా రీల్స్..!: మోదీ



న్యూఢిల్లీ,నవంబర్,12 :మీడియాతో తనకు సుదీర్ఘ కాలంగా అనుబంధం ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మీడియా ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ లేదని ఆయన చెప్పారు. విపత్తులు, సంక్షోభాల సమయంలో క్షేత్రస్థాయి రిపోర్టర్‌లు కథనాల కోసం ఎంతదూరమైనా వెళ్తారని ప్రశంసించారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయం లో జర్నలిస్టుల కోసం దీపావళి మిలన్ పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. విలేకరులతో తనకు సుదీర్ఘకాల అనుబంధం ఉన్నదని, బీజేపీలో చేరిన తొలినాళ్లలో మీడియా ఈవెంట్ల కోసం కుర్చీలువేసే బాధ్యత తనదే ఉండేదని, అప్పట్లో తాను విలేకరులతో చాలా విషయాలు మాట్లాడేవాడినని ప్రధాని తెలిపారు. గడిచిన కొన్నేళ్లలో జర్నలిజంలో ఎన్నో మార్పులు వచ్చాయని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఒకప్పుడు మీడియా సమావేశాల ప్రసారం కోసం అవుట్‌సైడ్ బ్రాడ్‌కాస్ట్ వ్యాన్లను ఉపయోగించేవారని, ఇప్పుడు మొబైల్ ఫోనే బ్రాడ్‌కాస్ట్ వాహనంగా మారిపోయిందని చెప్పారు. గతంలో ఏదైనా కార్యక్రమం జరిగితే పత్రికా ప్రకటనలు ఇచ్చేవారని, ఇప్పుడు సామాజిక మాధ్యమాల విస్తృతితో అన్నీ ఇన్‌స్టా రీల్స్‌లోనే తెలిసిపోతున్నాయని మోదీ అన్నారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రధాని వివరించారు. పేదరిక నిర్మూలన కోసం కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఒకప్పుడు గరీబీ హఠావో వంటి నినాదాలు వినిపించేవని, కానీ తమ ప్రభుత్వం గత 12 ఏళ్లలో 50 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటపడేసిందని చెప్పారు. దేశంలో అసాధారణ విజయాలు సాధించినవారు ఎంతోమంది ఉన్నారని, వారి విజయ గాథలను ప్రపంచానికి తెలియజేయాలని విలేకరులను కోరారు.

అరవింద్ కేజ్రీవాల్, ఆయన కుమార్తెకు

లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపులు

- రూ.7 కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ కేజ్రీవాల్‌కు వార్నింగ్
- ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ ఫిర్యాదుతో మోహాలీలో కేసు నమోదు
- కేజ్రీవాల్ కుటుంబానికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను కోరిన ఆప్ వర్గాలు



హైదరాబాద్,నవంబర్,12 :ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు ఆయన కుమార్తె హర్షిత కేజ్రీవాల్‌కు ప్రాణహాని బెదిరింపులు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఈ బెదిరింపులకు పాల్పడ్డారు. తమకు రూ. 7 కోట్లు ఇవ్వాలని, లేనిపక్షంలో కేజ్రీవాల్‌తో పాటు ఆయన కుమార్తెను హతమారుస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఢిల్లీలోని తిలక్ నగర్ ఆప్ ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ వెల్లడించారు. తన ఫోన్‌కు గుర్తుతెలియని వ్యక్తి నుంచి కాల్, వాట్సాప్ సందేశాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. విదేశాల్లో సంబంధాలు ఉన్న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యుడినంటూ పరిచయం చేసుకున్న సదరు వ్యక్తి, భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తూ బెదిరించినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ పంజాబ్‌లోని మోహాలీ పోలీసులకు నవంబర్ 6న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో మోహాలీ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను మొహాలీ సైబర్ క్రైమ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్‌కు అప్పగించారు. బెదిరింపులకు ఉపయోగించిన మొబైల్ నంబర్ కాల్ డేటా రికార్డులు (సీడీఆర్), ఇంటర్నెట్ ప్రొటోకాల్ (ఐపీ) లాగ్‌లు, లొకేషన్ సమాచారాన్ని పోలీసులు క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. ఈ ముఠా నిజంగానే బిష్ణోయ్ నెట్‌వర్క్‌కు చెందినదా? లేదా కేవలం వారి పేరును వాడుకున్నారా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ బెదిరింపుల నేపథ్యంలో కేజ్రీవాల్, ఆయన కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయి భద్రత కల్పించాలని ఎమ్మెల్యే జర్నైల్ సింగ్ పోలీసులను కోరారు.

విశాఖలో సీఐఐ సమ్మిట్ ఘనంగా ప్రారంభం..

రూ. 12 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం



విశాఖపట్నం,నవంబర్ 12:విశాఖపట్నంలో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 59 దేశాలకు చెందిన పారిశ్రామిక ప్రతినిధులు, అంతర్జాతీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల సదస్సులో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలతో ఏపీ ప్రభుత్వం 141 కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుంది. వీటి ద్వారా రాష్ట్రానికి సుమారు రూ. 12.14 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వస్తాయని, తద్వారా దాదాపు 2.46 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మరోవైపు సదస్సు ప్రారంభానికి ముందు పవన్ కల్యాణ్‌తో నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న పలువురు ఇన్వెస్టర్ల వివరాలను లోకేశ్ ఈ సందర్భంగా పవన్‌కు వివరించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి చొరవ చూపుతున్న లోకేశ్‌ను పవన్ అభినందిస్తూ, రాబోయే రోజుల్లోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పారిశ్రామిక వృద్ధి, నూతన సాంకేతికతల భాగస్వామ్యంతో ఏపీని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దడమే ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం.

ట్రంప్‌నకు భారీ షాకిచ్చిన పాక్



ఇస్లామాబాద్: అమెరికా నుంచి ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ వలసదారులను వారి స్వదేశాలకు పంపించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం కొత్త ప్లాన్ వేసింది. ఇందుకోసం పాకిస్థాన్‌ను మధ్యంతర రవాణా కేంద్రంగా ఉపయోగించుకోవాలని భావించింది. కానీ ఈ ప్రయత్నానికి అనూహ్యంగా బ్రేక్ పడింది. ఇరాన్ పౌరులతో అమెరికా నుంచి బయలుదేరిన విమానం అరగంటలోనే వెనక్కి వచ్చేసింది. పాకిస్థాన్ వారిని స్వీకరించేందుకు నిరాకరించడమే ఇందుకు కారణమని వార్తలు రావడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశమైంది.
అమెరికాలో ఉంటున్న ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ వలసదారులను స్వదేశాలకు పంపించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇరాన్‌తో అమెరికాకు దౌత్య సంబంధాలు లేకపోవడం, ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల పాలన ఉండటంతో నేరుగా పంపించడం కష్టంగా మారింది. దీంతో పాకిస్థాన్‌ను ట్రాన్సిట్ కేంద్రంగా ఉపయోగించుకోవాలని ప్రణాళిక రూపొందించింది. నవంబర్ 10న అరిజోనాలోని మెసా నుంచి ఇరాన్ పౌరులతో ఓ డిపోర్టేషన్ విమానం బయలుదేరింది.
అదే విమానాశ్రయానికి చేరుకుంది.పాకిస్థాన్ ప్రయాణికులను స్వీకరించేందుకు నిరాకరించడంతో విమానం వెనక్కి వచ్చినట్లు న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. విమానంలో కనీసం తొమ్మిది మంది ఇరానీయులు ఉన్నట్లు సమాచారం. ఇది మూడు రోజుల్లో రెండో విఫల ప్రయత్నం. నవంబర్8న కూడా ఎనిమిది మంది ఇరానీయు లను పాకిస్థాన్ మీదుగా పంపించే ప్రయత్నం చివరి నిమిషంలో రద్దయింది.

యూపీలో కొత్త కూటమి

సీఎం అభ్యర్థిగా చంద్రశేఖర్ ఆజాద్..

అసదుద్దీన్ ఒవైసీ కీలక ప్రకటన



లక్నో,నవంబర్,12 :ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. 2027లో జరగనున్న యూపీ అసెంబ్లీ ఎన్నికల కోసం ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక ప్రకటన చేశారు. తాజాగా ఏర్పాటు చేసిన ‘సామాజిక పరివర్తన మోర్చా’ తరఫున యూపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్‌ను ఒవైసీ అధికారికంగా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ రాజధానిలో చంద్రశేఖర్ ఆజాద్‌తో కలిసి ఇవాళ నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఒవైసీ ఈ సంచలన ప్రకటన చేశారు. యూపీలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే తమ కూటమి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ..ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ హ్యాట్రిక్ విజయాలను అడ్డుకోవడానికి మా కూటమి ఓ బలమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని తాను పూర్తి విశ్వాసంతో చెబుతున్నానని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలను గతంలో అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకున్నాయని ఆయన మండిపడ్డారు. కులాలకతీతంగా ఈ వర్గాల సంక్షేమం కోసమే తమ మోర్చా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో క్షీణిస్తున్న విద్యా వ్యవస్థ, యువతలో నిరుద్యోగం, రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలను తమ కూటమి ప్రధాన ఎజెండాగా తీసుకుంటుందని వెల్లడించారు. రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం జరిగే ఉద్యమానికి నాంది పలుకుతూ నవంబర్ 26న నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. బీజేపీ, ఇతర పాత పార్టీలు గతం గురించే మాట్లాడుతుంటే, తమ ‘సామాజిక పరివర్తన మోర్చా’ మాత్రం భవిష్యత్తు రాజకీయాలపై దృష్టి సారిస్తుందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.


ముంబైలో హైఅలర్ట్: అమితాబ్ బచ్చన్ ఇంటికి బెదిరింపు మెయిల్



ముంబయి,నవంబర్,12: దేశ ఆర్థిక రాజధాని ముంబైలో బాంబు బెదిరింపులు మరోసారి తీవ్ర కలకలం రేపాయి. నగరంలోని పలు అత్యంత కీలక ప్రాంతాలు, ప్రముఖుల నివాసాలను పేల్చివేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చిన బెదిరింపు ఈ-మెయిల్‌తో యంత్రాంగం ఉలిక్కిపడింది. గురువారం ఉదయం అందిన ఈ-మెయిల్‌తో ముంబై పోలీసులు, భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. ఈ బెదిరింపు మెయిల్‌లో నగరంలోని పలు ముఖ్యమైన ప్రదేశాలను టార్గెట్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.
ముంబై మేయర్ కార్యాలయంతో పాటు ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం(ఎయిర్‌పోర్ట్), ఓ కోర్టు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ శాఖల్లో పేలుళ్లు జరుపుతామని హెచ్చరించారు.అమితాబ్ బచ్చన్ నివాసం.. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ నివాసమైన జుహూలోని బంగ్లాను కూడా పేల్చివేస్తామని మెయిల్‌లో పేర్కొనడం సంచలనంగా మారింది. నవంబర్ 27న మహాలక్ష్మి రేస్ కోర్స్ వేదికగా జరగనున్న ప్రముఖ సింగర్ దిల్జీత్ దోసాంజ్ సంగీత కచేరీ (ప్రోగ్రామ్)పై కూడా దాడి చేస్తామని బెదిరించారు. ఉదయం 10:52 గంటల సమయంలో అందిన ఈ మెయిల్‌ను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాది కారులు తక్షణమే అప్రమత్తమయ్యారు.

నగరంలో మరో దారుణ హత్య కలకలం

నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు కట్టేసి.. మహిళ దారుణ హత్య..!



హైదరాబాద్: నగరంలో మరో దారుణ హత్య కలకలం రేపింది. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెలగూడ దత్తునగర్‌లో ఓ మహిళను గుర్తుతెలియని దుండగులు అత్యంత దారుణంగా హతమార్చారు. నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు కట్టేసి ప్రాణాలు తీశారు. ఇంట్లోనే రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్న తల్లిని చూసిన పిల్లలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే తండ్రికి సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. మీరపేట్ పరిధిలోని జిల్లెలగూడ దత్తునగర్‌లో ఉన్న శ్రీలక్ష్మి రెసిడెన్సీలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అరుణ్‌కుమార్ తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆయన భార్య అనిత (35) ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె నోట్లో గుడ్డలు కుక్కి, కాళ్లు కట్టేసి హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. అనితను ఎవరు హత్య చేశారు? ఎందుకు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు? ఇంట్లోకి ప్రవేశించి హత్య చేశారా? లేక ఆమెకు తెలిసినవారే ఈ దారుణానికి ఒడిగట్టారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

హైదరాబాద్‌లో మరో

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్,నవంబర్,12 :తెలంగాణ ఆర్థిక ప్రగతికి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)ను కీలక చోదక శక్తులుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికా బద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కొత్త టెక్నాలజీ అభివృద్ధి,ఆర్ అండ్ డీ, డేటా అనలిటిక్స్,ప్రొడక్ట్ డిజైన్, ఇంజినీరింగ్, ఇన్నోవేషన్ తదితర విభాగాల్లోనూ కీలక పాత్ర పోషించేలా వాటికి మార్గనిర్దేశం చేస్తున్నామ న్నారు. స్నికర్స్, పెడిగ్రీ, రాయల్ కానిన్ తదితర ప్రముఖ బ్రాండ్లతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మార్స్ సంస్థ హైదరాబా ద్‌లోని గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో 60 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన జీసీసీని ఆయన గురువారం లాంఛనంగా ప్రారంభిం చారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...
హైదరా బాద్‌ను సంప్రదాయ ఐటీ సేవల కేంద్రం నుంచి ప్రపంచస్థాయి టెక్నాలజీ, ఇన్నోవేషన్, నాలెడ్జ్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు.
కొత్త రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు, ఉద్యోగ అవకాశాలను పెంపొందించేం దుకు ఐటీ/ఐటీఈఎస్ రంగంలో హైదరాబాద్‌కు ఉన్న అనుకూలతలను ఇతర పరిశ్రమలతో అనుసంధానించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగానే ‘తెలంగాణ రైజింగ్ 2047’ విజన్‌లోనూ టెక్నాలజీ, పరిశ్రమలు, నైపు ణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామన్నారు. జెన్‌పాక్ట్ సహకారంతో ఏర్పాటైన ఈ కేంద్రంలో ప్రస్తుతం 400 మందికి పైగా ఉపాధి లభించనుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య వేయికి పెరుగుతుందన్నారు. మార్స్ గ్లోబల్ ఆపరేషన్స్ కు అవసరమైన డిజిటల్, డేటా,ఏఐ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ క్లాస్ ఆగార్డ్, జెన్‌పాక్ట్ ప్రతినిధి తరుణ్ చోప్రా, అమెరికా కాన్సులేట్ జనరల్ హైదరాబాద్ ప్రతినిధి ఎమీలియా బి. స్మిత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

-నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి... -పాఠకులు,విద్యార్థులు, యువతకు అన్ని సౌకర్యాలు కల్పించాలి... -నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక... -సివిల్ లైన్ ప్రాంతంలోని పాత ఏరియా ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట వద్ద నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ గదులు,రీడింగ్ రూమ్, స్టోర్ రూమ్, ఇతర మౌలిక సదుపాయాల పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠకులకు, విద్యార్థులకు,యువతీ యువకులకు మెరుగైన గ్రంథాలయ సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా కేంద్ర గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ. 1.53 కోట్ల నిధులు మంజూరు చేసిందని తెలిపారు.ఇప్పటివరకు సుమారు రూ.90 లక్షల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు కొనసాగుతున్నాయని వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ భవనం నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన ప్రణాళిక ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులన్నీ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణంలో వాస్తు, సౌకర్యవంతమైన నిర్మాణ విధానాలను పరిగణన లోకి తీసుకోవడంతో పాటు పాఠకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా రీడింగ్ రూమ్‌ను విద్యార్థులు,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు, పాఠకులు సౌకర్యవంతంగా కూర్చొని చదువుకునే విధంగా ఆకర్షణీయమైన డిజైన్‌తో అభివృద్ధి చేయాలని ఆదేశించారు.స్టోర్ రూమ్‌తో పాటు గ్రంథాలయానికి సంబంధించిన మిగిలిన గదులు,అంతర్గత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భవనానికి అవసరమైన గ్లాస్ ఫ్యాబ్రికేషన్ పనులను ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం నాణ్యతతో చేపట్టాలని, భవనం పై అంతస్తు(మిద్దె)పై చేపట్టాల్సిన పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులు,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు,గాలి, వెలుతురు,ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రంథాలయ భవనం పక్కనే నిర్మాణంలో ఉన్న నీటి ట్యాంకు పనులను కూడా పరిశీలించిన కలెక్టర్, వాటిని డిసెంబర్ నెలలోగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయానికి ఎదురుగా సివిల్ లైన్ ప్రాంతంలో ఉన్న పాత ఏరియా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన భవనం పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,భవనానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.భవనం ప్రస్తుత స్థితి,భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి అవసరమైన వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్,పబ్లిక్ హెల్త్ ఈ.ఈ విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,పబ్లిక్ హెల్త్ ఏ.ఈ జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ మరియు సైబర్ నేరాల

నియంత్రణ కోసం పటిష్టమైన చర్యలు

- డయల్ 112 గురించి ముమ్మరంగా ప్రచారం చేయాలి



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 12(డీకే చాటింపు): నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ యందు నిర్వహించగా ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్ స్పెక్టర్లు,ఎస్. హెచ్. ఓ లు,ఎస్సైలు, సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూతెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడలు ముగిం పు కార్యక్రమము నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలో నవంబర్ 25 నుండి 28 వరకు నిర్వహి స్తున్న నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి వస్తున్నటువంటి క్రీడాకారులకు మరియు ముఖ్య అతిథులకు ఎక్కడ ఎలాంటి లోటు పాటు లేకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసు కోవాలని , క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని తెలియజేశారు.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమి షనర్ పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించా లని,ఆన్‌లైన్ మోసాల కు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించా లని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్య లు తీసుకోవాలని సూచించారు.ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా హత్య , హత్యా యత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్ లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీ షీటర్లు,పాత నేరస్తు లు,బెయిల్‌పై విడుద లైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిం చాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి అను మానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టు దిట్టంగా నిర్వహిం చాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పని చేయాలని ఆదేశిం చారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచిం చారు.అలాగే పేకాట , గుట్కాఇసుక మరి యు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించా లని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించా లని , ఫిర్యాదుదారు లతో మర్యాదపూర్వ కంగా వ్యవహరిం చా లని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియో గాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉప యోగించాలని అధికా రులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించ బోమని,ప్రజల విశ్వా సాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచిం చారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమా దాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచిం చారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటు వంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయిం చడం ,రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొల గించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమ న్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించా రు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగ కుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమా దాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్య క్రమాలు నిర్వహిం చాలని తెలియజేశారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి.జిల్లా లో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహిం చాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.ఈ సంద ర్భంగా ఆర్మూర్ ఏ.సి.పి వెంకటేశ్వర్ రెడ్డి , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు , సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్య , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్ , సీ.ఐ లు మరియు ఎస్సైఓలు మరియు ఎస్.ఐ లు , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

తండ్రి లేని నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు పెద్దన్నలా అండగా నిలుస్తున్న ఉప్పల శ్రీనివాస్ గుప్త

-సొంత గ్రామానికి చెందిన యువతితో పాటు నిరుపేద కుటుంబంలోని మరో ఆడబిడ్డ వివాహానికి- ఉప్పల ఫౌండేషన్ చేయూత -- పుస్తె మట్టెలు, పెళ్లి చీరలు, గాజుల అందజేత





హైదరాబాద్, (డీకే చాటింపు) రక్తసంబంధం లేకపోయినా ఆప్యాయతతో అండగా నిలుస్తూ.. పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లలో భాగస్వామిగా నిలుస్తున్న మానవతావాది ఆడపిల్ల వివాహం అనేది ప్రతి తల్లిదండ్రికి జీవితంలో ఎంతో ముఖ్యమైన ఘట్టం. ముఖ్యంగా తండ్రి లేని నిరుపేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహం జరిపించడం తల్లులకు ఎంతో భారంతో కూడుకున్న విషయం. అలాంటి కుటుంబాల కష్టాలను తెలుసుకుని, వారి ఆడబిడ్డల వివాహాలు సంతోషంగా జరగాలనే సంకల్పంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఉప్పల ఫౌండేషన్‌ల వ్యవస్థాపకులు ఉప్పల శ్రీనివాస్ గుప్త పెద్దన్నలా అండగా నిలుస్తున్నారు. 1) నాగోల్ పరిధిలోని ఫతుల్లాగూడకుల చెందిన ఇండ్లలో పనిచేస్తూ జీవనం సాగించే పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన నిరుపేద కుటుంబ యువతి రోహిణి (కార్తిక) వివాహం సందర్భంగా ఉప్పల ఫౌండేషన్ తరఫున పుస్తె మట్టెలు, పెళ్లి చీర, గాజులను ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న కుమారుడు ఉప్పల సాయి కిరణ్ సాయి తేజ కోడలు శార్వరి చేతుల మీదుగా అందజేశారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన తండ్రి లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి తన వంతు సహాయం అందించి ఆడబిడ్డ వివాహం ఆనందంగా జరగాలని ఆకాంక్షించారు. 2) అదేవిధంగా తన సొంత గ్రామమైన లక్ష్మీదేవపల్లికిలి చెందిన మౌనిక అనే నిరుపేద ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువతి వివాహానికి కూడా ఉప్పల శ్రీనివాస్ గుప్త మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. తండ్రి లేని ఆడబిడ్డను తల్లి ఎల్లవ్వ ఇండ్లలో పనిచేస్తూ ఎన్నో కష్టాలు పడుతూ పెంచి పెద్ద చేసి, వివాహం జరిపించేందుకు సిద్ధమైన పరిస్థితిని తెలుసుకున్న ఆయన చలించిపోయారు. ఉప్పల ఫౌండేషన్ ద్వారా పుస్తె మట్టెలు, పెళ్లి చీర, గాజులను అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.ఒకటి తన సొంత గ్రామానికి చెందిన ఆడబిడ్డ కాగా, మరొకటి నిరుపేద కుటుంబానికి చెందిన యువతి. ఇద్దరి కుటుంబాల పరిస్థితులను అర్థం చేసుకుని, వారి కష్టాలను తన కష్టాలుగా భావించి సహాయం అందించడం ఉప్పల శ్రీనివాస్ గుప్తా సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలుస్తోంది. సేవ అంటే కేవలం ఆర్థిక సహాయం చేయడం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం, వారి కష్టాల్లో భాగస్వామి కావడం, ఒక తల్లి కన్న కలను నిజం చేయడానికి తన వంతు చేయూత అందించడం. రక్తసంబంధం లేకపోయినా ఆడబిడ్డలను సొంత కుటుంబ సభ్యులుగా భావించి, వారి వివాహాల్లో పెద్దన్న పాత్ర పోషించడం నిజమైన మానవత్వానికి నిదర్శనం. నేటి సమాజంలో ఎంతోమంది సంపద, హోదాలు కలిగి ఉన్నప్పటికీ పక్కవారి కష్టాలను పట్టించుకోని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో రాజకీయాలకు, పదవులకు, సామాజిక వర్గాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ద్వారా ఉప్పల శ్రీనివాస్ గుప్తా తన సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. ఒక ఆడబిడ్డ మెడలో పుస్తె పడే శుభసందర్భంలో అవసరమైన వస్తువులను అందించడం ఆ కుటుంబానికి కొండంత ధైర్యం. ఒక నిరుపేద తల్లి కళ్లలో ఆనందం, ఒక ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు చూడటమే తన సేవకు అసలైన గుర్తింపు అని ఆయన నిరూపిస్తున్నారు. ఉప్పల ఫౌండేషన్ ద్వారా నిరంతరం పేదలు, నిరుపేద కుటుంబాలు, తండ్రి లేని ఆడబిడ్డలకు తన వంతు సహకారం అందిస్తూ కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నాగోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చారి కాలనీ సంఘాల ప్రతినిధులు దళిత సంఘాల నాయకులు రోహిణి కుటుంబ సభ్యులు, తల్లి పరదేశి, సవిత, సత్తయ్య, శ్రీనివాస్ యాదవ్, మౌనిక తల్లి ఎల్లవ్వ, అభిలాష్, మహేందర్, రమేష్, పర్షా రాములు తదితరులు పాల్గొన్నారు



పోలీసు స్టేషన్లో మహిళా కానిస్టేబుల్‌కు శ్రీమంతం

-కుటుంబ సభ్యుల్లా అండగా నిలిచిన నారాయణపేట పోలీసులు... -పులకించిపోయిన మహిళా కానిస్టేబుల్...



నారాయణపేట,(డీకే చాటింపు): నిత్యం విధి నిర్వహణలో నిమగ్నమై ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమించే పోలీసుల జీవితాల్లో కుటుంబానికి,వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడం ఎంతో అరుదు.విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిళ్లు,సవాళ్ల మధ్య పోలీస్ సిబ్బంది ఒకరికొకరు కుటుంబ సభ్యుల్లా అండగా నిలుస్తూ ఆప్యాయతను పంచుకుంటారనే దానికి నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం జరిగిన ఓ కార్యక్రమం అందుకు నిదర్శనంగా నిలిచింది. నారాయణపేట పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ శిరీష ప్రస్తుతం ఏడు నెలల గర్భిణిగా ఉన్నారు.ఈ సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్‌లో ఆమెకు శ్రీమంతం వేడుకను ఘనంగా నిర్వహించారు.సీఐ శివశంకర్,ఎస్సై ఏ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళా ఎస్ఐ గాయత్రి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి సంప్రదాయబద్ధంగా శ్రీమంతం వేడుకను నిర్వహించి ఆమెను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శిరీషకు చీర, పూలు,పండ్లు అందజేసి కుటుంబ సభ్యుల మాదిరిగా ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు.విధి నిర్వహణలో ఎల్లప్పుడూ బిజీగా ఉండే పోలీస్ అధికారులు,సిబ్బంది తమ సహోద్యోగి జీవితంలో ఎంతో ప్రత్యేకమైన ఈ సందర్భాన్ని గుర్తించి శ్రీమంతం వేడుకను నిర్వహించడం పోలీస్ శాఖలోని ఆత్మీయత, ఐక్యత,పరస్పర సహకారానికి నిదర్శనంగా నిలిచింది. తనకు పోలీస్ స్టేషన్‌లోని ఉన్నతాధికారులు,సహచర సిబ్బంది కుటుంబ సభ్యుల్లా అండగా నిలిచి,తన శ్రీమంతం వేడుకను ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల మహిళా కానిస్టేబుల్ శిరీష ఆనందం వ్యక్తం చేస్తూ పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ లో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్



హైదరాబాద్: హైదరాబాద్‌లో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి మరో కీలక చర్యకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే నిర్మాణ పనులు, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగించేలా 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎస్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ) యోచిస్తోంది. ఇందులో భాగంగా కోకాపేటలో ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశాలను జలమండలి పరిశీలిస్తోంది. ఈ ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే తాగడానికి ఉపయోగించే నీటిని ఇతర పనులకు వినియోగించాల్సిన అవసరం తగ్గనుంది.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను పరిశీలించి.. పరీక్షలు నిర్వహించే విధానం, పాటిస్తున్న ప్రమాణాలు, ఫలితాలను నమోదు చేసే ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జలమండలి అధికారులతో పాటు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నీటి నాణ్యతకు సంబంధించిన పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నేరుగా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పరీక్షల వివరాలు పారదర్శకంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులో ఉండేలా రికార్డులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల నీటి నాణ్యతపై పర్యవేక్షణ మెరుగుపడటంతో పాటు సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే విధానంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటి నింపే పరిమితులను నిర్ణయించాలని అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఒక్కో ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారు.. దాని సామర్థ్యం ఎంత.. వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ట్యాంకర్లలో నిర్ణీత పరిమితికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా మిగిలే నీటిని వృథా చేయకుండా సంబంధిత చెరువుకు మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, పార్కులు, తోటల నిర్వహణ వంటి అవసరాలకు ఉపయోగించేలా నగరప్రజలను ప్రోత్సహించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో తాగునీరు వినియోగించే సందర్భాలు తగ్గితే నగరంలోని తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.అయితే.. ఈ శుద్ధి చేసిన నీటిని ఏయే అవసరాలకు ఎంత పరిమాణంలో సరఫరా చేయాలన్నది నాణ్యత ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జలమండలి స్పష్టం చేసింది. కోకాపేటలో గ్రీన్ వాటర్ కేంద్రం ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన కొనసాగుతుండగా.. దాని ఏర్పాటు, అమలు తేదీ, సరఫరా సామర్థ్యంపై అధికారికంగా మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శుక్రవారం,నవంబర్,13, 2026

చర్చలే లేని పార్లమెంటు ఎందుకు..?

సభా సమయాన్ని వృధా చేయటం అంటే ప్రజాధనాన్ని వృధా చేయడమే.. గత గురువారం తెరవడిన వర్షాకాల సమావేశాలు ఈ సత్యాన్ని మరోసారి నిర్ధారించాయి. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల నిరసనల మధ్య సభ పలుమార్లు వాయిదా పడింది. ఎలాంటి చర్చ లేకుండానే 12 బిల్లులు ఆమోదం పొందాయి. వాటిలో 10 బిల్లులు చర్చ లేకుండానే పాస్ అయ్యాయి. రాష్ట్రాల అధికారాలను పరిమితం చేసే ముఖ్యమైన చట్టం కూడా ఆమోదం పొందింది. ఇక ప్రారంభం నుంచి సభలో కనిపించని ప్రధాని, హోమ్ మంత్రి చివరి రోజు మాత్రమే హాజరయ్యారు. వందేమాతరం ఆరు చరణాలు వినిపించిన తర్వాత స్పీకర్ సభను నిరవధికంగా వాయిదా వేశారు.. సాధారణ ముగింపు ప్రసంగం కూడా లేదు. ఇది కేవలం ఒక సమావేశం కాదు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో కొనసాగుతున్న ఒక పెద్ద రాజకీయ తంతు నమూనా. 2014 నుంచి బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌ను చర్చల వేదికగా కాకుండా బిల్లులు పాస్ చేసే యంత్రంగా మార్చేసింది. పదిహేనో లోక్‌సభలో బిల్లుల్లో 71 శాతం పార్లమెంటరీ కమిటీలకు పంపబడ్డాయి. పదహారో లోక్‌సభలో అది 27 శాతానికి పడిపోయింది. పదిహేడో లోక్‌సభలో మరింత తగ్గి 16 శాతానికి చేరుకుంది. పదిహేడో లోక్‌సభలో పాస్ అయిన 172 బిల్లుల్లో 64 బిల్లులు ఒక గంట కంటే తక్కువ చర్చతోనే ఆమోదం పొందాయి.. ముప్పై ఐదు శాతం బిల్లులు గంటలోపు చర్చతోనే పాస్ అయ్యాయి. బడ్జెట్ ప్రతిపాదనల్లో 67 నుంచి 80 శాతం వరకు చర్చ లేకుండానే గిల్లోటిన్ చేయ బడ్డాయి. 2023లో మొత్తం బడ్జెట్ ఏ మాత్రం చర్చ లేకుండానే పాస్ అయింది. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కావు.. అవి ప్రజాస్వామ్యం బలహీనపడుతున్న దిశను చూపిస్తున్నాయి.పార్లమెంటరీ కమిటీల ప్రాత ఇక్కడ కీలకం. కమిటీలు బిల్లులను వివరంగా పరిశీలిస్తాయి. నిపుణుల అభిప్రాయాలు, వివిధ వర్గాల సూచనలు, ప్రజల అభ్యంతరాలు సేకరించి సవరణలు సూచిస్తాయి. ఇది చట్టాల నాణ్యతను పెంచుతుంది. లోపాలను సరిదిద్దుతు ంది. ప్రజా ప్రయోజనాలను కాపాడుతుంది. కమిటీలకు పంపకుండా బిల్లులు పాస్ చేయడం అంటే ఈ ముఖ్యమైన దశను పక్కన పెట్టడం. గతంలో కమిటీలు సూచించిన సవరణలు చాలా బిల్లులను మెరుగుపరిచాయి. ఇప్పుడు ఆ ప్రక్రియ దాదాపు నిలిచిపోయింది. ఇది కేవలం ప్రక్రి యా లోపం కాదు.. ప్రజాస్వామ్య పర్యవేక్షణ బలహీన వడడం. రాష్ట్రాల హక్కులపై ప్రభావం మరింత ఆందోళనకరం. గనులు, ఖనిజాల సవరణ బిల్లు రాష్ట్రాల అధికారాలను పరిమితం చేస్తూ కేంద్రానికి మరిన్ని అధికారాలు ఇస్తోంది. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు తమ సహజ వనరులపై నియంత్రణ కలిగి ఉండాలి. ఆ హక్కులను కేంద్రం తగ్గించడం సమాఖ్య సూత్రాలకు వ్యతిరేకం. చర్చ లేకుండా, కమిటీ పరిశీలన లేకుండా ఇలాంటి బిల్లులు పాస్ అవ్వడం రాష్ట్రాల స్వయంపాలనను బలహీనపరుస్తుం ది. రాష్ట్రాలు తమ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా విధానాలు రూపొందించుకునే స్వేచ్ఛ తగ్గుతుంది. ఇది కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో ఉద్రిక్తతలు పెంచుతుంది. ప్రజలకు సమీపంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకునే అవకాశం తగ్గితే ప్రజాస్వామ్యం మరింత దూరమవుతుంది.పార్లమెంట్ అనేది ప్రజల సమస్యలు చర్చించే వేదిక. ఇక్కడ చట్టాలు రూపొందించడం మాత్రమే కాదు.. ప్రభుత్వాన్ని నిలదీయడం, విధానాలను పరిశీలించడం కూడా జరగాలి. కానీ ఇప్పుడు జరుగుతున్నది దానికి వ్యతిరేకం. ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తే సభ వాయిదా పడుతుంది. వాయిదా పడినా బిల్లులు మాత్రం పాస్ అవుతాయి. మంత్రి మాత్రమే మాట్లాడి, మిగతా సభ్యులు మౌనంగా ఉండి, వాయిస్ వోట్‌తో చట్టాలు అవుతున్నాయి. ఇది చర్చ కాదు.. ఆమోదం మాత్రమే. ప్రజల డబ్బుతో నడిచే సభలో సమయం వృధా కావడం ప్రజాధనం వృధా కావడమే. ఒక సమావేశం నడపడానికి కోట్ల రూపాయలు ఖర్చవు తాయి. ఆ సమ యంలో చర్చ జరగకపోతే ఆ ఖర్చు ఎందుకు? ప్రతిపక్షాలు కూడా తమ నిరసనలను సభలో చర్చగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వం తన సంఖ్యాబలంతో సభను నడిపిస్తూ చర్చను పక్కన పెట్టడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకం. గతంలో కూడా కొన్ని బిల్లులు తొందరగా పాస్ అయ్యాయి..



గతం గతః కాదు రేపటి తరానికి

మార్గదర్శనం బాలల దినోత్సవం

హైదరాబాద్ (డీకే చాటింపు): గతం గతహ కాకుండా గతం ఎప్పుడూ మనకు కొత్తదనాన్ని పరిచయం చేస్తూ రేపటి తరానికి మార్గ దర్శకం మరియు పునర్నిర్మాణం కావిస్తుంది అని రచయిత్రి కొమ్ము వరలక్ష్మి అన్నారు.. అట్లాగే కొన్ని పండగ లకి కుల మత భాష అడ్డుగోడలుగా ఉండవు అని,అన్ని కులాలు మతాలు వివిధ రకాల భాషలు మాట్లాడేవారు చేసుకునె పండుగలు ప్రత్యేకతను సంతరిం చుకుంటాయి అని ఈ సందర్భంగా వివరించారు.. మన దేశ ఔన్నత్వానికి అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీ యులు జయంతుల పేరుతో వారు చేసిన సేవలను గుర్తు చేస్తారు. వాటిలో ఒకటి బాలల దినోత్సవం మన దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ గారికి పిల్లలంటే అమితమైన ప్రేమ తన పుట్టినరోజును ఆయన జీవించి ఉన్నప్పుడు పిల్లలతో కలిసి పుట్టిన రోజు వేడుకలు జరుపు కునే వారు, నెహ్రూ గారు దేశ స్వాతంత్రం కోసం తనకున్న సమస్థాన్ని పణంగా పెట్టి ఎన్నో కష్టాల్ని భరించాడు. జైల్లో ఉన్నప్పుడే భార్య కమల భాయి మరణిం చింది. స్వతంత్ర సమూ పార్జన కోసం జైల్లో ఉన్నప్పుడే ఆయన ప్రపంచ చరిత్ర డిస్కవరీ ఆఫ్ ఇండియా లాంటి ప్రత్యేక గ్రంథాన్ని రాశారనీ గుర్తు చేశారు.దేశం కోసం ఎలాంటి త్యాగానికైనా వెనకాడలేదు.. 1964 నవంబర్ నెహ్రూ గారు మరణించిన తర్వాత ఆయనపై ఉన్న గౌరవం పిల్లల పట్ల అమిత మయిన ప్రేమ కు గుర్తు గా ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. ఈ రోజున పిల్లలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడానికి పిల్లల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించి వారికి మెరుగైన ఆరోగ్య సదుపాయాలు మరియు విద్యను అందించాలని ఈ బాలల దినోత్సవం ముఖ్య ఉద్దేశం.
మాజీ అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనడి పిల్లలే దేశ భవిష్యత్తు అనే వారు పిల్లల అభివృద్ధి విద్య ఆరోగ్యం మరి యు సంక్షేమంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది బాలల దినోత్సవం రోజున ప్రతి



పాఠశాలలో పిల్లల కొరకు ప్రత్యేక కార్యక్ర మాలు ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా డిబేట్స్ చిత్ర లేఖనం వేషధారణ గాన పోటీలో నృత్య పోటీలు వ్యాసరచన పోటీలు వక్తృత్వ పోటీలు క్విజ్ పోటీలు ముగ్గుల పోటీలు జ్ఞాపకశక్తి పోటీలు కవిత రచన పోటీలు ఇలా పలు విభాగాలలో పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహు మతులను ప్రధానం చేస్తారు. మిఠాయిలను పంచిపెడతారు ఆ రోజు పిల్లలంతా ఎంతో ఉత్సాహంగా ఆనం దంగా ఉల్లాసంగా గడుపుతారు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధాని గా ఉన్నప్పుడు తన తండ్రికి పిల్లల పట్ల ఉన్న అమోఘమైన ప్రేమకు గుర్తుగా ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో 1966 జూన్ 23వ తేదీన నగరం నడి బొడ్డున పబ్లిక్ గా ర్డెన్స్ నందు ప్రత్యేకం గా 16 సంవత్సరాల లోపు పిల్లలకు తన తండ్రి పేరున జవహర్ బాల భవన్ ను ప్రారంభించారు. పిల్లలు ఆడుతూ పాడుతూ లలిత కళల పట్ల శిక్షణ తీసుకొనుటకు ఏర్పా టుచేసినారు . కావున బాలలందరు సంతోషం గా సద్వినియోగ పరు చు కుంటున్నారుఅని కొమ్ము వరలక్ష్మి గుర్తు చేశారు.

శంకర్ గౌడ్ కుమారునికి ఉద్యోగం

(డీకే చాటింపు,హైదరాబాద్):ఇటీవల మృతి చెందిన శంకర్ గౌడ్ కుమారుడు హేమంత్ గౌడ్ కీ ఆర్టీసీలో రికార్డ్ ట్రెజర్‌గా ఉద్యోగ నియామక పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అందచేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ఇచ్చిన మాటను ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుం దని మంత్రి అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసీ కార్మిక సంఘం నేతలు వెంకన్న, బాబు రావు ,ఇతర ముఖ్య నేతలు ,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి సూచనల మేరకు శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం, ఆర్టీసీ తరఫున పరిహారం అందజేశామన్నారు. యావత్ తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు ఒక రోజు వేతనం దాదాపు కోటి రూపాయలు అందించి కుటుంబానికి అండగా నిలిచారని మంత్రి గుర్తు చేశారు.ఆర్టీసీ ఉద్యోగులు దురుసుగా ప్రవర్తిస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలి భౌతికంగా దాడులకు పాల్పడవద్దని ఆయన సూచించారు.

టీపీసీసీ చీఫ్‌కు మున్నూరుకాపు సంఘం ప్రతినిధుల కృతజ్ఞతలు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 12 (డీకే చాటింపు): మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూ రు చేయడంపై సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా నిజామాబాద్ లో టీపీసీసీ అధ్యక్షు డు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యా దపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మున్నూరు కాపు సామాజిక వర్గ ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలిచేలా భవన నిర్మా ణానికినిధులుమంజూరు చేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం సామాజిక వర్గ అభ్యున్నతికి, సంఘటిత శక్తికి కేంద్రంగా నిలు స్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో డీసీసీ బొబ్బిలి రామకృష్ణ, నిజామాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాములు, రత్నాకర్, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులో చోరీకి యత్నించిన ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది

నగదు రివార్డుతో అభినందించిన పోలీస్ కమిషనర్



ఆర్మూర్ విలేఖరి నవంబర్ 12 (డీకే చాటింపు): ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెర్కిట్ ప్రాంతంలో శనివారం అర్ధరాత్రి సమయంలో ఇండియన్ బ్యాంక్ స్ట్రాంగ్ రూమ్‌లో చోరీ చేసేందుకు ప్రయత్ని స్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను విధి నిర్వహణలో ఉన్న ఆర్మూర్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎస్. నాగరాజు , పి.సి : 426 , ఎన్. అశోక్ , పి.సి 1937 లు అప్రమత్తతతో, చాక చక్యంగా పట్టుకోవడం జరిగింది.బ్యాంకు వంటి కీలకమైన ఆర్థిక సంస్థలో చోరీకి యత్ని స్తున్న నిందితులను సకాలంలో గుర్తించి పట్టుకోవడం ద్వారా పెద్ద నేరం జరగకుండా సమర్థవంతంగా అడ్డుకున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధి నిర్వ



హణను పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత బ్లూ కోల్ట్స్ సిబ్బందికి నగదు రివార్డులు అందజేసి , వారి విధి నిర్వహణ పట్ల ప్రశం సలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమ త్తంగా ఉంటూ తమకు కేటాయించిన విధుల ను బాధ్యతాయుతంగా నిర్వహించాలని , రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ అనుమా నాస్పద వ్యక్తులు , కార్యకలాపాలను గుర్తించి తక్షణమే స్పందించాలని సూచిం చారు. పోలీసుల అప్రమత్తత , సమయ స్ఫూర్తి , విధి పట్ల అంకితభావం ప్రజల ఆస్తులు , ప్రాణాల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని , విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే సిబ్బందిని పోలీస్ శాఖ ఎల్లప్పు డూ ప్రోత్సహిస్తుందని తెలిపారు.ఈ సందర్భం గా ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి , ఆర్మూర్ ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి తదితరులుగలరు.

2వ వార్డు లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత....



బెల్లంపల్లి (డీకే చాటింపు) పట్టణంలోని 2వ వార్డు లో గురువారం అనారోగ్యంతో వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కౌన్సిలర్ నిచ్చకోల వంశీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.2వ వార్డు కౌన్సిలర్ నిచ్చకోల వంశీ కృష్ణఆధ్వర్యంలో, డిసిసి వైస్ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్ సమక్షంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది.అనారోగ్యం బారిన పడిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరూ వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బంది కాకూడదనే ఉద్దేశంతోనే ఈ సహాయం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. జనగామ శ్రీనివాస్ మరియు మంతెన హరిబాబు కుటుంబాలకు చెక్కులు అందచేశారు.

రాయితీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చెయ్యాలి

-జిల్లా పశుసంవర్ధక జెడికి బి.కే.ఎస్ వినతి పత్రం -నారాయణపేట

జిల్లాలో పశుగ్రాసం లేక కబేళాలకు తరులుతున్న పశువులు...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలో వర్ష బావ పరిస్థితులతో పచ్చి గడ్డి లేక రైతులు పశువులను కబేళాలకు తరలిస్తున్నట్లు బి.కే.ఎస్ నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాయితీ ద్వారా పశుగ్రాస విత్తనాలను రైతులకు అందజేయాలని జిల్లా పశుసంవర్ధక జెడి జగదీశ్వరి కు భారతీయ కిషన్ సంఘం (బికేఎస్)రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా,జిల్లా సహకార దర్శి మహిపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు తంగో విశ్వనాథరెడ్డి, అంజయ్య యాదవ్,సర్దార్ ఓబులాపురం,జాజాపుర్ లక్ష్మీకాంత్ తదితరులు గురువారం ఓ వినతి పత్రాన్ని నమర్పించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షాలు పడకపోవడంతో భూమిపై ఎక్కడ కూడా పశుగ్రాసం పెరగలేదు.ప్రస్తుతం పాడి పశువులు,మేకలు,గొర్లకు భూమిపై ఎలాంటి పశుగ్రాసం లభించక పశువులు ఆకలితో అలమటిస్తున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తమ పొలాల్లో పశు గ్రాసం పెంచుకునేందుకు ప్రభుత్వం వెంటనే రాయితీ ద్వారా పశుగ్రాసం విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ సమస్యపై ఈ మేరకే అన్ని మండలాల తాహసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు.జిల్లాలోని పశు వైద్యశాలలో విత్తనాల



కొరత ఉన్నందున వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పశుగ్రాస విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు.ప్రస్తుతం వరిగడ్డి, జొన్న చొప్ప ధరలు అధికంగా ఉన్నందున రైతులు ఖరీదు చేయలేక నిస్సహాస్థితిలో ఉన్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పశుగ్రాసం రాయితీ విత్తనాలను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి జగదీశ్వరికు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా డాక్టర్ రోహిత,శివ చైతన్య అధికారి డాక్టర్ సాయి చరణ్ ,డాక్టర్ యమున తదితరులు పాల్గొన్నారు.

సాలంపాడు రోడ్డులో రోడ్డు ప్రమాదం 108 సిబ్బంది ఔదార్యం

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 12 (డీకే చాటింపు):బోధన్ డివిజన్లోని సాలంపాడు కొమ్మనపల్లి రోడ్డులో రెండు బైకులు ఢీకొని గురువారం మధ్యా హ్నం ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రెండు బైక్లు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర ప్రమాదం జరిగింది. కుమ్మన్పల్లి గ్రామానికి చెందిన శేఖర్ అనే వ్యక్తి బైకు పై వెళుతుండగా మహారాష్ట్రకు సంబంధించిన వ్యక్తి బైకు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. మరో ఇరువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో ముఠా వట్టిన చేరుకొని చితగాత్రులను బోధన్ సివిల్ ఆస్పత్రికి తరలించారు. అంబులెన్స్ సిబ్బంది శివ, దినేష్ లో ఈ సందర్భంగా శేఖర్ కు చెందిన55500/- డబ్బులు ఫోను, తదితర వస్తువులు జాగ్రత్తగా కాపాడి బంధువులకు అప్పగించి ఔదార్యాన్ని చాటారు. 108 సిబ్బందిని పలువురు అభినందించారు.



మంత్రులను ఘన సన్మానం చేసిన డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ,

మహేశ్వరం, నవంబర్ 12 (డీకే చాటింపు) మహేశ్వరం నియోజక వర్గం జల్ పల్లీ డివిజన్లో ఇందిరమ్మ డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి టీపీసీసీ సభ్యులు భాస్కర్ రెడ్డి కలిసి పాల్గొన్న డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ , రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి , గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ బండి మధుసూదన్



నారాయణపేటలో రోడ్డు ప్రమాదం -డివైడర్ ను ఢీ కొట్టిన కారు...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కొత్త బస్టాండ్ సమీపంలో గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. కర్లీ బ్రదర్స్ సూపర్ మార్కెట్ నుంచి ఓ కారు రోడ్డుపైకి వస్తుండగా ఆకస్మాత్తుగా కారుకు ద్విచక్ర వాహనం అడ్డు వచ్చినట్లు సమాచారం. దాంతో సదరు కారు డ్రైవర్ అయోమయంలో బ్రేక్ వేయకుండా క్లచ్ తొక్కడంతో ఆ కారు స్పీడ్ తో వెళ్లి డివైడర్ ను ఢీ కొట్టింది. కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో కారు డ్రైవర్ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనాదారుడు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ రోడ్డు ప్రమాదంతో ఆ రూట్లో కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

సీసీ రోడ్డుకి రూ.28.5 లక్షలు నిధులు విడుదల చేపించిన మధుయాష్కి గౌడ్ ధన్యవాదములు తెలిపిన కాలనీ ప్రెసిడెంట్ అశోక్ , బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు- పానుగుపాటి శశికాంత్



ఎల్బీనగర్, (డీకే చాటింపు) సీసీ రోడ్డుకి రూ. 28.5 లక్షలు నిధులు విడుదల చేపించిన సాహెబ్ నగర్ డివిజన్ లోని అనంతవేణి నగర్ సీసీ రోడ్డులకి నిధులు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు ఏఐపీసీ చైర్మన్ మధు యాష్కి కి ధన్యవాదములు తెలిపిన కాలనీ ప్రెసిడెంట్ అశోక్ , బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు- పానుగుపాటి శశికాంత్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందకిషోర్

సీనియర్ జర్నలిస్ట్ మహ్మూద్ అర్షద్ ఫైసల్‌కు షాన్-ఏ- సహాఫత్ 2026 అవార్డు

-నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారం ప్రదానం...



నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టియుడబ్ల్యూ జేయు) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో నారాయణపేట సీనియర్ జర్నలిస్ట్,మున్సిఫ్ న్యూస్ బ్యూరో కరస్పాండెంట్ మహ్మద్ అర్షద్ ఫైసల్‌కు ప్రతిష్ఠాత్మకమైన షాన్-ఏ- సహాఫత్ 2026 అవార్డును గురువారం ప్రదానం చేశారు. జర్నలిజం రంగంలో ఆయన అందిస్తున్న విశేష సేవలు, వృత్తిపరమైన నిబద్ధత, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో చూపిన చొరవను గుర్తిస్తూ ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షుజావుద్దీన్ ఇఫ్తిఖారీ,సాజిద్ మిరాజ్, అథర్ మొయిన్,అబ్దుల్ రఫీ జకియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మహ్మద్ అర్షద్ ఫైసల్ యూనియన్ అధ్యక్షుడు షుజావుద్దీన్ ఇఫ్తిఖారీతో పాటు సాజిద్ మిరాజ్,అథర్ మొయిన్, జకియుద్దీన్,యూనియన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పురస్కారం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించడమే కాకుండా మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు.

భవిష్యత్తులోనూ వాస్తవాల ఆధారంగా,నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను ప్రతిబింబించే జర్నలిజం ద్వారా తన సేవలను కొనసాగిస్తానని స్పష్టం చేశారు.మహ్మద్ అర్షద్ ఫైసల్‌కు రాష్ట్రస్థాయి పురస్కారం లభించడంపై జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు,మిత్రులు, శ్రేయోభిలాషులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

శివ అయ్యప్ప హనుమాన్ భక్తులకు అన్నదాన నిర్వహించిన శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్ద గౌని సతీష్ కుమార్ గౌడ్

ఎల్బీనగర్ (డీకే చాటింపు) ఓం నమశ్శివాయ.. శివ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తన లక్ష్యమని శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్ద గౌని సతీష్ కుమార్ గౌడ్ అన్నారు.కార్తీక మాసం 3 వరోజు 600 మంది శివ అయ్యప్ప హనుమాన్ భక్తులకు అన్నదాన నిర్వహించిన శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు ముద్ద గౌని సతీష్ కుమార్ గౌడ్ చైర్మన్ శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం



ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి ల సిఫారసు తో 16.50 లక్షలతో మంజూరు తో వేసిన రోడ్ ను పరిశీలించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డి



మహేశ్వరం, (డీకే చాటింపు)ఆర్సీఐ రోడ్ జిలేలాగూడ దాతు నగర్ మీదుగా నేతజి సుభాష్ చంద్రబోస్ బీడీఎల్ రోడ్ వరకు ఎంపీలు ఈటల రాజేందర్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి ల సిఫారసు తో 16.50 లక్షలతో మంజూరు తో వేసిన రోడ్ ను బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కొలన్ శంకర్ రెడ్డిబిజెపి శ్రేణులతో రోడ్ ని రిశీలించడం జరిగినది కార్యక్రమములో బిజెపి నాయకులు సత్యప్రకాష్ సింగ్, దామోదర్ రెడ్డి , జయకాంత, గంగారాం చిన్న సురేష్, పెద్ద సురేష్ సింగ్, విజయ్ జీ , మేడిశెట్టి కృష్ణ, శశిధర్,శేఖర్ గార్లు తదితరులు పాల్గొన్నారు

31 రోజుకు చేరిన ఎన్హెచ్ఎం ఉద్యోగుల సమ్మె -పిసిసి అధ్యక్షుడికి మెమోరండం ఇచ్చిన జేఏసీ నాయకులు



నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమ్మె నేటితో 31వ రోజుకు చేరింది . సమ్మెలో భాగంగా ఈరోజు నిజామాబాద్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని జేఏసీ నాయకులుకలిసి సమస్యలను వివరిం చడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా విని స్పందించి హెల్త్ మినిస్టర్ తో మాట్లాడి సమస్యలు తీరుస్తానని తెలిపారు.

తిరుమల తిరుపతి క్షేత్రంలో సతీమణితో కలిసి శ్రీవారి అంగప్రదక్షిణ దర్శనం చేసుకున్న బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి..!!!



హైదరాబాద్, (డీకే చాటింపు) కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తన సతీమణి బద్దం సృజన ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి అంగప్రదక్షిణ దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో పవిత్ర స్నానమాచరించి, సంప్రదాయబద్ధంగా అంగప్రదక్షిణ సేవలో పాల్గొని అనంతరం స్వామివారిని దర్శించుకుని దివ్య మంగళ ఆశీస్సులు పొందారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో అంగప్రదక్షిణ దర్శనం చేసుకోవడం భక్తులకు ఎంతో పవిత్రమైన ఆధ్యాత్మిక అనుభూతి.

సతీమణితో కలిసి ఈ పవిత్ర సేవలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని, మనశ్శాంతిని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు గడ్డిఅన్నారం ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు సర్వజనులపై ఉండాలని ఆకాంక్షిస్తూ...గోవిందా... గోవిందా..

సిద్ధమవుతున్న టిమ్స్...



హైదరాబాద్, : హైదరాబాద్‌లోని సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో త్వరలో శస్త్రచికిత్స సేవలు దశలవారీగా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఔట్‌పేషెంట్ సేవల ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రి, ఇకపై ఆపరేషన్లు, అత్యాధునిక ఇన్‌పేషెంట్ చికిత్సలను కూడా అందించేందుకు సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది రోగులకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది. ముఖ్యంగా నగరంలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలల్లో పెరుగుతున్న రోగుల రద్దీని తగ్గించడంతోపాటు, అవసరమైన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ విస్తరణ దోహదపడనుంది.ఆపరేషన్ థియేటర్లు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తవడంతోపాటు, వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది నియామకాలు చేపట్టడంతో శస్త్రచికిత్స సేవల ప్రారంభానికి మార్గం సుగమమైంది. ఆగస్టులోనే ప్రారంభమైన ఈ ఆసుపత్రికి ప్రస్తుతం రోజుకు సుమారు 600 మంది ఔట్‌పేషెంట్లు వస్తున్నారు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను మరింత విస్తరించి, శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు కూడా చికిత్స అందించే దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సుమారు రూ.1,126 కోట్ల వ్యయంతో 53 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలో మొత్తం 1,082 పడకలు ఉన్నాయి. వీటిలో 300 పడకలను ఐసీయూ సేవల కోసం కేటాయించారు. అలాగే 31 ప్రధాన ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయి. భారీ వైద్య మౌలిక సదుపాయాలతో ఏర్పాటైన ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో కీలకమైన మార్పు వచ్చే అవకాశముంది. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు అదనపు వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.శస్త్రచికిత్స సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆసుపత్రి మరింత ఎక్కువ సంఖ్యలో కేసులను నిర్వహించగలదని టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్ర తెలిపారు. దీనివల్ల ప్రస్తుతం అధిక రోగుల భారాన్ని ఎదుర్కొంటున్న ఇతర ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని, రోగులకు సకాలంలో చికిత్స అందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అయితే, అన్ని శస్త్రచికిత్స సేవలను ఒకేసారి ప్రారంభించకుండా దశలవారీగా విస్తరించనున్నారు. ఆపరేషన్ థియేటర్లు, వైద్య బృందాలు, సహాయక విభాగాలు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న కొద్దీ ఆపరేషన్ల సంఖ్యను పెంచనున్నారు. అదనపు ఐసీయూ పడకలు, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి రావడం వల్ల శస్త్రచికిత్సల కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. ఆసుపత్రి సామర్థ్యం పూర్తిగా వినియోగంలోకి వస్తే హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు కూడా మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.హైదరాబాద్‌లో వెన్నెముక శస్త్రచికిత్స నిపుణుడిగా పనిచేస్తున్న సురేశ్ చీకట్ల కుటుంబానికి గ్రామంలో 35 ఎకరాలకు పైగా భూమి ఉంది. గత ఏడాది తమ పొలంలో సుమారు 900 బస్తాల ధాన్యం పండిందని, ఒక్కో బస్తా 40 కిలోల చొప్పున మొత్తం 405 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ.. బోరుబావుల నిర్వహణలో తీసుకున్న జాగ్రత్తలతో సుమారు 750 బస్తాల దిగుబడిని ఆశిస్తున్నట్లు చెప్పారు.

రీ ఎంట్రీపై ఊహాగానాలు



హైదరాబాద్, : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించబోతున్నారంటూ కేటీఆర్ చేసిన ప్రకటన తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బలహీనపడుతోందని, ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ వైఫల్యాలు దేశంలో మరో ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరాన్ని తెస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను సమన్వయం చేస్తూ కీలక పాత్ర పోషిస్తారన్న సంకేతాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపుతున్నాయి. కొంతకాలంగా జాతీయ స్థాయిలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. కేంద్రంలో అధికార బీజేపీ సంకీర్ణ కూటమిపై ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండీ' కూటమిలో సమన్వయ లోపాలు బయటపడుతున్నాయి. దీంతో జాతీయ స్థాయిలో కాంగ్రెసేతర, బీజేపీయేతర ప్రత్యామ్నాయం కోసం ప్రాంతీయ పార్టీలు చూస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ రాజకీయ శూన్యతను భర్తీ చేసేందుకు కేసీఆర్ తన అనుభవం, జాతీయ రాజకీయాలపై ఉన్న పట్టును ఉపయోగించుకోవాలని వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రాంతీయ ఆత్మగౌరవ నినాదంతో ఇతర ప్రాంతీయ పార్టీలను ఏకం చేసే దిశగా తెరవెనుక కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం.కేటీఆర్ చేసిన ఈ ప్రకటన వెనుక కేవలం ఢిల్లీ పీఠాన్ని ప్రభావితం చేయడమే కాదు.. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థలు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రభావితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత కొంత నైరాశ్యంలో ఉన్న కేడర్‌ను ఉత్తేజపరచడానికి ఇదొక స్ట్రాటజీ అయి ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కేసీఆర్ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పుతారనే ప్రచారం మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. అలాగే, రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నినాదంతో శ్రేణులను ఎన్నికలకు సమాయత్తం చేసే ప్లాన్ ఇది.మొత్తంగా చూస్తే కేసీఆర్ రీ ఎంట్రీ ప్రచారం అటు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడానికి ఎంతగా ఉపయోగపడుతుందో, జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఏకం చేయడంలో ఆయన ఏ మేరకు సఫలమవుతారనేది రాబోయే రాజకీయ పరిణామాలు తేల్చనున్నాయి

టెంపుల్ టూరిజం రెడీ అవుతన్న రోప్ వే...

హైదరాబాద్, : తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఆధునిక రోప్‌వేలునిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతిష్టాత్మక 'పర్వతమాల' పథకం కింద సుమారు రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ రోప్‌వేలు అందుబాటులోకి వస్తే కొండలు, లోయలు, అడవుల అందాలను ఆకాశమార్గంలో రోప్‌వేల ద్వారా కేబుల్ కార్లలో ప్రయాణిస్తూ వీక్షించే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది.ఈ ప్రాజెక్టులో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన నాగార్జునకొండకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో విజయపురి నుంచి లాంచీల ద్వారా మాత్రమే కొండపైకి చేరుకోవాల్సి వస్తోంది. నీటిమట్టం తగ్గడం, ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోప్‌వే నిర్మాణంతో కృష్ణానది అందాలు, నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆకాశమార్గంలో వీక్షించే అవకాశం ఏర్పడనుంది.యాదగిరిగుట్టలోని పెద్దగుట్ట టెంపుల్ సిటీ నుంచి ప్రధాన లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది అమల్లోకి వస్తే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది. అంతేకాక.. వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు తేలికగా కొండపైకి చేరుకునే అవకాశం లభిస్తుంది.కొరియర్ బుక్ చేయండిపెద్దపల్లి జిల్లాలోని చారిత్రక రామగిరి కోటకు కూడా రోప్‌వే నిర్మించనున్నారు. కొండ పాదం నుంచి కోట శిఖరం వరకు సుమారు 2.1 కిలోమీటర్ల మేర కేబుల్ కార్ల సదుపాయం కల్పించాలని ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం దట్టమైన అడవులు, రాతిబాటల గుండా ట్రెక్కింగ్ చేస్తూ కోటపైకి చేరుకోవాల్సి వస్తోంది.

రోప్‌వే అందుబాటులోకి వస్తే కాళేశ్వరం, మంథని, రామగిరి ప్రాంతాలను కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది.నల్లగొండలోని హనుమాన్ హిల్ నుంచి సమీప గుట్ట వరకు 1.2 కిలోమీటర్ల మేర పర్యావరణహిత కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

అయ్యప్ప ఆలయం నెయ్యిలో అక్రమాలు..!



తిరువనంతపురం : శబరిమల అయ్యప్ప ఆలయానికి సరఫరా చేయాల్సిన 11 వేల లీటర్ల నెయ్యిని మళ్లించి.. దాని స్థానంలో తక్కువ ధర కలిగిన ఉత్పత్తిని సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడం సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో కాంట్రాక్టర్‌ను అధికారులు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, లియో ట్రేడర్స్ సంస్థలకు అనలు నెయ్యిని తరలించినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. నకిలీ ఇన్వాయిస్‌లు ఉపయోగించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాల వల్ల ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుకు సుమారు రూ.2.5 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా. కేరళ హైకోర్టు ఆదేశాలతో దర్యాప్తు కొనసాగుతోంది.కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి సరఫరా చేయాల్సిన నెయ్యి వ్యవహారంలో భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయానికి చేరాల్సిన సుమారు 11వేల లీటర్ల మిల్మా నెయ్యిని పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు వచ్చాయి. దాని స్థానంలో తక్కువ ధర కలిగిన నెయ్యిని సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో రవాణా కాంట్రాక్టర్ ఎస్ఎస్ బినును కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఈ అక్రమాల వల్ల ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ)కి సుమారు రూ.2.5 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.శబరిమల ఆలయంలో స్వామివారికి నైవేద్యంగా సమర్పించే అరవణ పాయసంలో నెయ్యి కీలక పదార్థం. ఎర్ర బియ్యం, బెల్లం, నెయ్యితో తయారు చేసే ఈ తీపి ప్రసాదాన్ని భక్తులకు అందిస్తారు. ఈ పాయసం తయారీ కోసం ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు కేరళ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్‌కు చెందిన మిల్మా బ్రాండ్ నెయ్యిని కొనుగోలు చేసింది. 2025 తీర్థయాత్ర సీజన్‌లో శబరిమల ఆలయానికి నెయ్యిని రవాణా చేసే కాంట్రాక్టును ఎస్ఎస్ బినుకు అప్పగించారు. అంతకుముందు పథనంతిట్టలోని మిల్మా డెయిరీకి నెయ్యి సరఫరా కాంట్రాక్టును నేరుగా కేటాయించినట్లు సమాచారం. ఈ సరఫరా ప్రక్రియలో టెండర్లు లేదా కొటేషన్లు ఆహ్వానించకపోవడంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి.విజిలెన్స్ అధికారుల ఆరోపణల ప్రకారం.. శబరిమలకు పంపాల్సిన అసలు మిల్మా నెయ్యిని తమిళనాడులోని రెండు సంస్థలకు మళ్లించారు. 11 వేల లీటర్ల నెయ్యి మళ్లింపు, దాని స్థానంలో చౌక ఉత్పత్తిని సరఫరా చేసిన వ్యవహారం వల్ల ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుకు సుమారు రూ.2.5 కోట్ల ఆర్థిక నష్టం జరిగినట్లు విజిలెన్స్ అధికారులు అంచనా వేశారు. ఈ నష్టానికి సంబంధించిన తుది లెక్కలు, అక్రమాల్లో ఇతరుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. శబరిమల ఆలయానికి సరఫరా చేసిన నెయ్యి కొనుగోలు ప్రక్రియ, నాణ్యతపై అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కేరళ హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తు ప్రారంభమైంది.

టెంపుల్ టూరిజం రెడీ అవుతన్న రోప్ వే...


హైదరాబాద్, , (న్యూస్ పల్స్) : తెలంగాణలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోని ఐదు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఆధునిక రోప్‌వేలునిర్మించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రతిష్టాత్మక 'పర్వతమాల' పథకం కింద సుమారు రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ రోప్‌వేలు అందుబాటులోకి వస్తే కొండలు, లోయలు, అడవుల అందాలను ఆకాశమార్గంలో రోప్‌వేల ద్వారా కేబుల్ కార్లలో ప్రయాణిస్తూ వీక్షించే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది.ఈ ప్రాజెక్టులో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన నాగార్జునకొండకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో విజయపురి నుంచి లాంచీల ద్వారా మాత్రమే కొండపైకి చేరుకోవాల్సి వస్తోంది. నీటిమట్టం తగ్గడం, ప్రతికూల వాతావరణం కారణంగా ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోప్‌వే నిర్మాణంతో కృష్ణానది అందాలు, నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆకాశమార్గంలో వీక్షించే అవకాశం ఏర్పడనుంది.యాదగిరిగుట్టలోని పెద్దగుట్ట టెంపుల్ సిటీ నుంచి ప్రధాన లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోప్‌వే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది అమల్లోకి వస్తే భక్తులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతోపాటు ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశం ఉంది. అంతేకాక.. వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులకు తేలికగా కొండపైకి చేరుకునే అవకాశం లభిస్తుంది.కొరియర్ బుక్ చేయండిపెద్దపల్లి జిల్లాలోని చారిత్రక రామగిరి కోటకు కూడా రోప్‌వే నిర్మించనున్నారు. కొండ పాదం నుంచి కోట శిఖరం వరకు సుమారు 2.1 కిలోమీటర్ల మేర కేబుల్ కార్ల సదుపాయం కల్పించాలని ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం దట్టమైన అడవులు, రాతిబాటల గుండా ట్రెక్కింగ్ చేస్తూ కోటపైకి చేరుకోవాల్సి వస్తోంది. రోప్‌వే అందుబాటులోకి వస్తే కాళేశ్వరం, మంథని, రామగిరి ప్రాంతాలను కలిపి పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుంది.నల్లగొండలోని హనుమాన్ హిల్ నుంచి సమీప గుట్ట వరకు 1.2 కిలోమీటర్ల మేర పర్యావరణహిత కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇది పట్టణ ప్రజలకు కొత్త పర్యాటక ఆకర్షణగా మారనుంది.నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని ఖిల్లా రామాలయానికి రోప్‌వే ఏర్పాటు మరో ముఖ్యమైన ప్రాజెక్టు. అద్భుతమైన రాతి శిల్పకళతో ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాన్ని చేరుకోవడానికి ప్రస్తుతం 150కిపైగా నిటారైన మెట్లు ఎక్కాల్సి వస్తోంది. కొత్త నదుపాయం అందుబాటులోకి వస్తే వృద్ధులు, మహిళలు, ఇతర భక్తులకు దర్శనం సులభతరం కానుంది. పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉంది. ఈ ఐదు ప్రాజెక్టులకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్) రూపకల్పన, తదుపరి అనుమతుల ప్రక్రియ కీలకం కానుంది.రాష్ట్రంలో ఇప్పటికే భువనగిరి ఖిల్లా, ఖమ్మం ఖిల్లా వద్ద రోప్‌వే నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పుడు మరో ఐదు ప్రాంతాలకు కొత్త ప్రాజెక్టులు తోడైతే తెలంగాణలో ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి పర్యాటకానికి మరింత ప్రాధాన్యం పెరగనుంది.

సిద్ధమవుతున్న టిమ్స్...




హైదరాబాద్, , (న్యూస్ పల్స్) : హైదరాబాద్‌లోని సనత్‌నగర్ తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో త్వరలో శస్త్రచికిత్స సేవలు దశలవారీగా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఔట్‌పేషెంట్ సేవల ద్వారా రోగులకు వైద్యసేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రి, ఇకపై ఆపరేషన్లు, అత్యాధునిక ఇన్‌పేషెంట్ చికిత్సలను కూడా అందించేందుకు సిద్ధమవుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో శస్త్రచికిత్సల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది రోగులకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది. ముఖ్యంగా నగరంలోని ప్రధాన ప్రభుత్వ వైద్యశాలల్లో పెరుగుతున్న రోగుల రద్దీని తగ్గించడంతోపాటు, అవసరమైన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ విస్తరణ దోహదపడనుంది.ఆపరేషన్ థియేటర్లు, ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో స్టెరిలైజేషన్ ప్రక్రియ పూర్తవడంతోపాటు, వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది నియామకాలు చేపట్టడంతో శస్త్రచికిత్స సేవల ప్రారంభానికి మార్గం సుగమమైంది. ఆగస్టులోనే ప్రారంభమైన ఈ ఆసుపత్రికి ప్రస్తుతం రోజుకు సుమారు 600 మంది ఔట్‌పేషెంట్లు వస్తున్నారు. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను మరింత విస్తరించి, శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు కూడా చికిత్స అందించే దిశగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సుమారు రూ.1,126 కోట్ల వ్యయంతో 53 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలో మొత్తం 1,082 పడకలు ఉన్నాయి. వీటిలో 300 పడకలను ఐసీయూ సేవల కోసం కేటాయించారు. అలాగే 31 ప్రధాన ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయి. భారీ వైద్య మౌలిక సదుపాయాలతో ఏర్పాటైన ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే రాష్ట్ర ప్రభుత్వ వైద్య రంగంలో కీలకమైన మార్పు వచ్చే అవకాశముంది. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన శస్త్రచికిత్సలు అవసరమైన రోగులకు అదనపు వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.శస్త్రచికిత్స సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత ఆసుపత్రి మరింత ఎక్కువ సంఖ్యలో కేసులను నిర్వహించగలదని టిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్ర తెలిపారు. దీనివల్ల ప్రస్తుతం అధిక రోగుల భారాన్ని ఎదుర్కొంటున్న ఇతర ప్రభుత్వ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గుతుందని, రోగులకు సకాలంలో చికిత్స అందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అయితే, అన్ని శస్త్రచికిత్స సేవలను ఒకేసారి ప్రారంభించకుండా దశలవారీగా విస్తరించనున్నారు. ఆపరేషన్ థియేటర్లు, వైద్య బృందాలు, సహాయక విభాగాలు పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్న కొద్దీ ఆపరేషన్ల సంఖ్యను పెంచనున్నారు. అదనపు ఐసీయూ పడకలు, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి రావడం వల్ల శస్త్రచికిత్సల కోసం వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. ఆసుపత్రి సామర్థ్యం పూర్తిగా వినియోగంలోకి వస్తే హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు కూడా మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.హైదరాబాద్‌లో వెన్నెముక శస్త్రచికిత్స నిపుణుడిగా పనిచేస్తున్న సురేశ్ చీకట్ల కుటుంబానికి గ్రామంలో 35 ఎకరాలకు పైగా భూమి ఉంది. గత ఏడాది తమ పొలంలో సుమారు 900 బస్తాల ధాన్యం పండిందని, ఒక్కో బస్తా 40 కిలోల చొప్పున మొత్తం 405 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ.. బోరుబావుల నిర్వహణలో తీసుకున్న జాగ్రత్తలతో సుమారు 750 బస్తాల దిగుబడిని ఆశిస్తున్నట్లు చెప్పారు.

పదవుల కోసం... వెయిటింగ్....ఇంకెన్నాళ్లు...?



హైదరాబాద్, , (న్యూస్ పల్స్) : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. గడచిన మూడు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తుంది. కానీ ఇప్పటికి ఆ పార్టీలో జాప్యం.. నిర్లక్ష్యం.. కొనసాగుతూనే ఉన్నాయి.. అసలు ఈ పరిస్థితికి కారణమెవ్వరు.. ఇలానే కొనసాగితే వచ్చే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాగలుగుతుందా.. అసలు ఇంతటి జాప్యం ఎందుకు జరుగుతోంది.. ఇవే ప్రశ్నలు ఇప్పుడు ఆ పార్టీ క్యాడర్లో వినిపిస్తున్నాయి.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు.. కేడర్ కోసం కల్పించాల్సిన అవకాశాల మీద భేటీ నిర్వహించారు. ఎప్పటి మాదిరిగానే భారీ జెండాను తెర ముందుకు తీసుకొచ్చారు. పార్టీ కమిటీ లో నియామకాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్పొరేషన్ చైర్మన్ ల పదవులకు గడువులు ముగియడంతో.. రెన్యువల్ చేయాలని అనుకున్నారు.. ఖాళీ అయ్యే గవర్నర్ కోట ఎమ్మెల్సీలను భర్తీ చేయాలని భావించారు.. సీఎం చాలా విస్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో.. ఇవన్నీ కూడా అమలు అవుతాయని అందరూ అనుకున్నారు. కానీ, ఇవి చర్చలకే పరిమితమవుతాయని.. ఏదో అప్పటికప్పుడు సమావేశాలలో నిర్ణయాలు తీసుకుంటారని.. త్వరలోనే భర్తీ చేస్తామని ప్రకటిస్తారని.. ఆ తర్వాత అడుగు కూడా ముందుకు వేయాలని కార్యకర్తలు చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ పదవుల భర్తీ వ్యవహారం ఇప్పటికీ పూర్తికాలేదు. ఇది ఎప్పటికీ పూర్తికాని ఒక సమస్య లాగా మిగిలిపోయింది. నామినేటెడ్ పోస్టుల భర్తీ కోసం అనేకసార్లు కమిటీలను నిర్ణయించారు అనేక పర్యాయాలు అంతర్గత చర్చ జరిపారు. అధిష్టానం వద్దకు జాబితాలు పంపించారు. అవన్నీ కూడా పంపించినంత వేగంతో వెనక్కి వచ్చేశాయి. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు చాలామంది కార్యకర్తలు కేసులు ఎదుర్కొన్నారు. డబ్బులు ఖర్చు పెట్టుకున్నారు. పోలీస్ దెబ్బలు కూడా తిన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందని వారు భావించారు. కానీ ఇంతవరకు ఎలాంటి ఉపశమనం కార్యకర్తలకు లభించలేదు. ఒకవేళ కొంతమందికి పదవులు ఇస్తే.. మిగతావారు పార్టీకి దూరమవుతారని.. అసంతృప్తిని రాజేస్తారని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందువల్లే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకోవడానికి ఇంతకాలం వేచి చూస్తూ ఉందని సమాచారం.సంస్థ గత నియామకాలు మాత్రమే కాదు వచ్చే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా గెలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. కానీ పార్టీలో కిందిస్థాయి నాయకులలో ఆ స్థాయిలో కదలిక ఏమాత్రం కనిపించడం లేదు. పట్టభద్రులలో ప్రభుత్వం మీద తీవ్రస్థాయిలో అసంతృప్తి ఉంది. ప్రత్యర్థులు రచిస్తున్న వ్యూహాలను సమర్థవంతంగా ఎదుర్కునే స్థాయి పార్టీకి ఉన్నట్టు కనిపించడం లేదు. గవర్నర్ కోట ఎమ్మెల్సీ సీట్ల భర్తీ కోసం ఇప్పటికే చాలామంది నాయకులు ఢిల్లీలో పైరవీలు చేస్తున్నారు. ఆశావహులు కూడా ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఇన్ని రకాల పరిణామాలు జరుగుతున్నప్పటికీ ఒక్క స్థానం విషయంలో కూడా అధిష్టానం ఏకాభిప్రాయాన్ని ప్రదర్శించలేకపోతోంది..వాస్తవానికి ఒక నిర్ణయం తీసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీలో అనేక రకాలుగా మంతనాలు జరుగుతాయి. సీఎం చేతిలో అధికారం ఉండదు. పీసీసీ అధ్యక్షుడు నిర్ణయాన్ని తీసుకోలేడు. మంత్రులు చెప్పినప్పటికీ మాట చెల్లుబాటు కాదు. మిగతా ప్రజా ప్రతినిధుల విషయంలో కూడా ఇలానే జరుగుతుంది. ప్రతి దానికి అధిష్టానం మాత్రమే ఆమోదముద్ర వేయాలి.. దీనికి తోడు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ.. హై కమాండ్ ఇలా రకరకాల షరతులు కాంగ్రెస్ పార్టీలో ఉంటాయి. అందువల్లే ఏది త్వరగా అమలు కాదు. ఆచరణలో పడదు. అందువల్లే ఈ సుదీర్ఘ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీని నిలిపివేస్తోంది. అధికారులు ఉన్నప్పటికీ నిర్ణయాధికారం లో దూకుడుతనం లేదు. ప్రతి సమస్యను పరిష్కరించకుండా వదిలేయడం.. కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇలానే జరిగిపోతే మాత్రం ఈ దసరా కాదు.. వచ్చే దసరాకు కూడా పదవుల భర్తీ కాంగ్రెస్ పార్టీలో పూర్తికాదు.

రూ. 80కి చేరిన సన్నబియ్యం



నల్గొండ, : సన్న బియ్యం ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే కిలో సన్న బియ్యం ధర ఏకంగా 25% మేర పెరిగింది. గతంలో కిలో రూ.50 నుంచి రూ.55 మధ్య ఉన్న ధరలు, ఇప్పుడు రూ.65 నుంచి రూ.83 వరకు చేరాయి. లో క్వాలిటీ సన్నరకం బియ్యం సైతం రూ.60కి పైగా ధర పలుకుతున్నాయి. ఎల్‌నినో ఎఫెక్ట్, వర్షాలు లేక ధాన్యం దిగుబడి తగ్గడం, యాసంగి సాగు విస్తీర్ణం తగ్గడంతో ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. తెలంగాణలో పండుతున్న సన్నరకం ధాన్యానికి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో భారీ డిమాండ్ ఉంది. కోతలు మొదలవ్వగానే ఆయా రాష్ట్రాల వ్యాపారులు పచ్చి ధాన్యాన్ని కొనుగోలు చేసి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు తరలిస్తుండటంతో స్థానికంగా కొరత ఏర్పడుతుంది. గతంలో మిల్లర్లు వ్యాపారులకు గడువు ఇచ్చేవారు. ప్రస్తుతం నగదు చెల్లించిన తర్వాతే బియ్యం ఇస్తుండటంతో రిటైల్ షాపుల యజమానులు ధరలు భారీగా పెంచుతున్నారు. పౌరసరఫరాల సంస్థ గత ఖరీఫ్‌లో సేకరించిన ధాన్యంలో మిగులు, కస్టమ్ మిల్లింగ్ రైస్‌లో అక్రమాలు జరగడం మార్కెట్‌ను దెబ్బతీస్తున్నాయి. విజిలెన్స్ తనిఖీల్లో రూ.2,000 కోట్ల విలువైన ధాన్యం మాయమైనట్లు తేలింది.కొందరు మిల్లర్లు ప్రభుత్వ మేలు రకం ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు విక్రయించి, నాణ్యత లేని ధాన్యాన్ని, రేషన్ బియ్యాన్ని అక్రమంగా మిల్లులకు తరలించి ధరల పెరుగుదలకు పరోక్ష కారణమవుతున్నాయి.

బియ్యం ధరలు (25 కిలోలు)

లలిత సోనామసూరి: కిలో రూ.71.33

కర్నూలు సోనామసూరి: కిలో రూ.70

హెచ్ఎంటీ రా రైస్: కిలో రూ.69 – రూ.78

పొరుగు రాష్ట్రాల వ్యాపారులు సన్నధాన్యం సేకరించకుండా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించాలి. బియ్యం అక్రమ నిల్వలు, మిల్లుల్లో రీసైక్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టాలి. ధాన్యం కేటాయింపుల సమయంలో మిల్లుల సామర్థ్యం, ఖాళీలను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. రేషన్ సన్నబియ్యంలో నూకల శాతాన్ని తగ్గించడం ద్వారా ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. ఒకవైపు సంక్షేమ పథకాల అమలు, మరోవైపు పేరుకుపోయిన రూ. 65,000 కోట్లకు పైగా సర్వీస్, డెవలప్‌మెంట్ బకాయిలను సమతుల్యం చేసుకోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అత్యంత సంక్లిష్టమైన సవాలుగా మారింది. పన్నుయేతర ఆదాయాన్ని పెంచుకోవడం, ప్రాధాన్యతా ప్రాజెక్టులను సవరిస్తూ క్రమశిక్షణతో కూడిన ఆర్థిక నిర్వహణను పాటించకపోతే.. ఈ బకాయిల సుడిగుండం రాష్ట్ర యంత్రాంగాన్ని మరింత ప్రతిష్టంభనలోకి నెట్టే ప్రమాదం ఉందని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

అమెరికన్ మార్కెట్లోకి తెలంగాణ రైస్...



హైదరాబాద్, , (న్యూస్ పల్స్) : తెలంగాణలోని రైతులు పండించిన బియ్యం త్వరలో అమెరికా మార్కెట్‌లోకి అడుగుపెట్టనుంది. హనుమకొండ జిల్లా ముల్కనూర్ గ్రామానికి చెందిన రైతులు తమ బ్రాండెడ్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామీణ రైతుల సమష్టి కృషికి ప్రతీకగా నిలిచిన ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ ఈ దిశగా కీలక అడుగు వేసింది. అమెరికాకు చెందిన హార్వెస్ట్‌లింక్ సహకార సంస్థతో కలిసి అక్కడి మార్కెట్‌లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించింది. తొలి విడతలో 25 టన్నుల బియ్యాన్ని పంపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అవసరమైన నియంత్రణ సంస్థల అనుమతులు లభిస్తే నెల రోజుల్లో తొలి సరుకు అమెరికాకు చేరే అవకాశం ఉంది.ముల్కనూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయానికి అవసరమైన అనేక సేవలు ఒకే చోట అందుబాటులో ఉండటం ఈ సహకార సంఘం ప్రత్యేకత. విత్తనాలు, ఎరువుల నుంచి వ్యవసాయ పరికరాలు, పంట రుణాలు, దిగుబడుల నిల్వ, మార్కెటింగ్ వరకు రైతులకు అవసరమైన సదుపాయాలను ఈ సంఘం కల్పిస్తోంది. 1956లో కేవలం 373 మంది సభ్యులతో, రూ.2300 వాటా మూలధనంతో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 7500 మందికి పైగా సభ్యులతో అభివృద్ధి చెందింది. రైతులే సభ్యులుగా, యాజమాన్య భాగస్వాములుగా వ్యవహరిస్తుండటంతో సంస్థ కార్యకలాపాల్లో వారికి ప్రత్యక్ష భాగస్వామ్యం లభిస్తోంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఈ సంఘంలో నిరర్థక ఆస్తులు దాదాపు జీరో స్థాయిలో ఉండగా.. ఉద్యోగుల్లో సుమారు 90 శాతం మంది రైతు కుటుంబాలకు చెందినవారే కావటం విశేషం.గ్రామానికి చెందిన 45 ఏళ్ల రైతు బొల్లంపల్లి కుమారస్వామి కుటుంబం మూడు తరాలుగా ఈ సహకార సంఘంతో అనుబంధం కలిగి ఉంది. మూడు ఎకరాల భూమి ఉన్న ఆయన సంఘం పాలకవర్గంలోనూ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రైతులు దళారులపై ఆధారపడకుండా.. వ్యవసాయ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కారాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. సంఘానికి సొంత గోదాములు ఉండటంతో పంట నాణ్యతను కాపాడుకోవడంతోపాటు, నిల్వ సదుపాయాలను వినియోగించుకునే అవకాశం ఉందని వివరించారు.పంట సాగుకు ముందే రైతులకు విత్తనాలు అందించడం, పంట చేతికొచ్చిన తర్వాత దిగుబడులను కొనుగోలు చేయడం ఈ సంఘం ప్రధాన సేవల్లో భాగం. కనీస మద్దతు ధరతోపాటు క్వింటాలుకు రూ.200 నుంచి రూ.400 వరకు బోనస్ కూడా అందిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. పంట నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలించడం, నిల్వ సదుపాయాలు కల్పించడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను మార్కెట్‌కు అందించేందుకు సహకరిస్తోంది. పంట రుణాలను సుమారు 7 శాతం వడ్డీతో, మధ్య, దీర్ఘకాలిక రుణాలను 10 శాతం వడ్డీతో అందిస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. రుణాల మంజూరులో ఒకరోజులోనే ప్రక్రియ పూర్తయ్యే సదుపాయం ఉందని కుమారస్వామి తెలిపారు. వ్యవసాయ రుణాలతోపాటు పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలకూ ఆర్థిక సహకారం అందుతోందని చెప్పారురైతుల సమష్టి భద్రతకు సహకార వ్యవస్థ మంచి మార్గమని పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలు కొంత ఆర్థిక సాయం అందించినప్పటికీ దీర్ఘకాలిక భరోసా కల్పించడంలో రైతు సహకార సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశీయ మార్కెట్లో తెలంగాణ సోనా, జై శ్రీరామ్ వంటి బ్రాండ్లతో బియ్యం విక్రయిస్తున్న ముల్కనూర్ సంఘం ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌పై దృష్టి సారించిందని చెప్పారు. అమెరికాలోని భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజల నుంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తు?నారు. విదేశీ మార్కెట్లలో దేశీయ ధరల కంటే 10 నుంచి 15 శాతం అధిక ధర లభించే అవకాశం ఉందని సంఘం భావిస్తోంది. ఎగుమతులు విజయవంతమైతే ముల్కనూర్ రైతులకు కొత్త మార్కెట్లు అందుబాటులోకి రావడంతోపాటు, సహకార వ్యవసాయ సంఘానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశం ఉంది

హిజ్రాల దందాలో పురుషులు...

హైదరాబాద్, : హైదరాబాద్: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. తాజాగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఈచి కారును అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వెళ్లింది.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు మహిళల మాదిరిగా చీరలు ధరించి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఈచి కారును అడ్డుకుని అందులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నలుగురు కలిసి కారును అడ్డుకోవడంతో వాహనదారుడు ఇబ్బందికి గురైనట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది.ఈ వీడియోపై స్పందించిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనంతరం కారును అడ్డుకున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వారు పురుషులేనని, డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మహిళల మాదిరిగా దుస్తులు ధరించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో డబ్బులు అడుగుతున్న కొందరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు గతంలోనూ వచ్చాయి. కొన్నిసార్లు డబ్బులు ఇవ్వకపోతే ఒత్తిడి చేయడం, వాహనాలను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు.ఇటీవల ఓ గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక మహిళను ఇబ్బంది పెట్టి రూ.50 వేల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు పెరిగాయి.అయితే ఈ ఘటనలను మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఆపాదించకూడదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. చట్టవిరుద్ధంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.జూబ్లీహిల్స్ ఘటనలో నలుగురి అరెస్టుతో మరోసారి నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బుల వసూళ్ల అంశం చర్చకు వచ్చింది. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వాహనాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. వైరల్ వీడియో ఆధారంగా ప్రారంభమైన ఈ కేసులో తదుపరి దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.


ఉప్పాడ చేపల మార్కెట్‌లో విలసల సందడి..



ఉప్పాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ జిల్లా కేంద్రానికి సమీపంలోగల ఉప్పాడ చేపల మార్కెట్‌లో సోమవారం విలస చేపలు సందడి చేశాయి. అత్యంత అరుదుగా లభించే ఈ చేపలను కొనుగోలు చేసేందుకు కస్టమర్‌లు పోటీపడ్డారు. దాంతో కిలో, కిలోన్నర బరువున్న ఒక్కోచేప రూ.1000 నుంచి రూ.1500 వరకు ధర పలికింది. మాకు పులస గురించి తెలుసుగానీ ఈ విలస ఏంది అనుకుంటున్నారా..? సముద్రంలో ఉన్నప్పుడు విలసగా పిలువబడే ఈ చేపలే.. సంతానోత్పత్తి కోసం గోదావరి నదిలో ఎదురీదుతూ పైకి వచ్చినప్పుడు పులసలుగా మారుతాయి. విలసగా ఉన్నప్పుడు కిలో రూ.1000 పలికే ఈ చేప ధర పులసగా మారిన తర్వాత రూ.20 వేల వరకు పలుకుతుంది. ఎందుకంటే విలసలే ఎంతో రుచిగా ఉంటాయంటే.. పులస చేపల రుచి అంతకంటే ఎన్నో రెట్లు రుచికరంగా ఉంటుంది. పులస రుచి గురించి తెలిసిన వాళ్లు అత్యంత అరుదుగా లభించే ఈ చేపను కొనుగోలు చేయడం కోసం డబ్బు గురించి ఎక్కువగా ఆలోచించరు. అయితే కొంతమంది విలస అన్నా, పులస అన్నా ఒకటే అని పొరపాటు పడుతుంటారు. కానీ విలస వేరు, పులస వేరు అని మత్స్యకారులు చెబుతున్నారు.

తండ్రి కాబోతున్న గే పీఎం..!

న్యూడిల్లీ,(న్యూస్ పల్స్) : నెదర్లాండ్స్ రాజకీయాల్లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఓ ఆసక్తికరమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ఆ దేశ ప్రధాని రాబ్ జెట్టెన్, ఆయన భాగస్వామి, అర్జెంటీనాకు చెందిన హాకీ క్రీడాకారుడు నికోలస్ కీనన్ తల్లిదండ్రులు కాబోతున్నారు. స్వలింగ సంపర్కులైన ఈ జంట సరోగసీ విధానం ద్వారా బిడ్డను తమ జీవితంలోకి ఆహ్వానించేందుకు సిద్ధమైంది. 2027లో తమ కుటుంబంలోకి చిన్నారి రానున్నట్లు జెట్టెన్ వెల్లడించినట్లు సమాచారం. దీంతో అసలు సరోగసీ అంటే ఏమిటి? ఇద్దరు పురుషులు ఈ విధానం ద్వారా తండ్రులు ఎలా అవుతారు? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది. సరోగసీ అనేది సంతానం కోసం మరో మహిళ సహాయాన్ని తీసుకునే వైద్యపరమైన విధానం. కొన్ని కారణాల వల్ల స్వయంగా గర్భం దాల్చలేని వ్యక్తులు లేదా దంపతులు ఈ పద్ధతిని ఆశ్రయిస్తారు. ఇందులో గర్భాన్ని మోసే మహిళను 'సరోగేట్ మదర్' అంటారు. వైద్యపరమైన ప్రక్రియ ద్వారా ఆమె గర్భం దాల్చి, శిశువుకు జన్మనిస్తుంది. ఆ తర్వాత చట్టపరమైన నిబంధనలు, ముందస్తు ఒప్పందాల ప్రకారం బిడ్డ సంరక్షణ బాధ్యతలను ఉద్దేశిత తల్లిదండ్రులు స్వీకరిస్తారు.సాధారణంగా సరోగసీలో రెండు ప్రధాన విధానాలు ఉంటాయి. మొదటిది సంప్రదాయ సరోగసీ. ఇందులో గర్భాన్ని మోసే మహిళ అండం ఉపయోగించబడుతుంది. రెండోది గెస్టేషనల్ సరోగసీ. ఇందులో ఉద్దేశిత తల్లిదండ్రుల్లో ఒకరి లేదా దాత అండం, వీర్యాన్ని ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేస్తారు. అనంతరం ఆ పిండాన్ని సరోగేట్ మహిళ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. ఈ విధానంలో గర్భాన్ని మోసే మహిళకు బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండకపోవచ్చు.స్వలింగ సంపర్కులైన ఇద్దరు పురుషులు సంతానం పొందాలనుకున్నప్పుడు గెస్టేషనల్ సరోగసీ ఒక మార్గంగా ఉంటుంది. ఇందుకోసం సాధారణంగా అండదాత సహాయం తీసుకుంటారు. వైద్య నిపుణులు ఒక పురుష భాగస్వామి వీర్యంతో దాత అండాన్ని ఫలదీకరణం చేసి పిండాన్ని తయారు చేయవచ్చు. ఆ పిండాన్ని సరోగేట్



మహిళ గర్భాశయంలోకి ప్రవేశపెడతారు. గర్భధారణ సజావుగా సాగితే ఆమె బిడ్డకు జన్మనిస్తుంది.ఈ ప్రక్రియలో బిడ్డకు జన్యుపరంగా ఒక తండ్రితో సంబంధం ఉండవచ్చు. మరో భాగస్వామి తండ్రిగా చట్టపరమైన గుర్తింపు పొందడం మాత్రం సంబంధిత దేశంలోని చట్టాలు, తల్లిదండ్రుల గుర్తింపు విధానాలు, అవసరమైన న్యాయ ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది. అంటే సరోగసీ ద్వారా బిడ్డను పొందడం వైద్యపరమైన ప్రక్రియ మాత్రమే కాదు.. దానికి సంబంధించిన చట్టపరమైన అంశాలను కూడా ముందుగానే పరిశీలించాల్సి ఉంటుంది.జెట్టెన్, కీనన్‌లకు 2024లో నిశ్చితార్థం జరిగింది. అయితే ప్రధాని బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో తమ వివాహ ప్రణాళికల్లో మార్పులు చేసుకున్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఇప్పుడు తమ జీవితంలోకి కొత్త సభ్యుడు రానుండటంతో ఈ జంట ఆనందంలో మునిగిపోయింది. తమ బిడ్డ 2027లో జన్మించనున్నట్లు ప్రకటిస్తూ, తమకు సహకరించిన అండదాతకు, సరోగేట్ తల్లికి కృతజ్ఞతలు తెలిపారు. గర్భాన్ని మోస్తున్న మహిళ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని కూడా వెల్లడించారు.సామాజిక సమానత్వం, వ్యక్తిగత స్వేచ్ఛ విషయంలో నెదర్లాండ్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2001 ఏప్రిల్ 1న స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేసిన ప్రపంచంలోనే తొలి దేశంగా నెదర్లాండ్స్ చరిత్ర సృష్టించింది. ప్రస్తుతం ఇద్దరు పురుషులు లేదా ఇద్దరు మహిళలు చట్టబద్ధంగా వివాహం చేసుకునేందుకు అక్కడ అవకాశం ఉంది.

మూడేండ్లయినా ముచ్చట లేదు..!

ఊసే లేని హనుమకొండ కొత్త బస్ స్టేషన్ నిర్మాణం

హనుమకొండ : వరంగల్ రెండో రాజధాని అని మంత్రులు పదేపదే చెబుతున్న ప్రకటనలకు, అభివృ ద్ధిలో ప్రభుత్వ తీరుకు పొంతన కుదరడం లేదు. రవాణాలో కీలకమైన హనుమకొండ బస్ స్టేషన్ కొత్త భవనం నిర్మాణంలో కాంగ్రెస్ సర్కారు నిర్ణ క్ష్యంగా వ్యవహరిస్తున్నది. ప్రతి రోజూ 3 లక్షల మంది రాకపోకలు సాగించే ఈ బస్టాండ్ కొత్త భవన నిర్మాణాన్ని పట్టించుకోవడంలేదు. అధికారంలోకి వచ్చి మూడేండ్లు పూర్తవుతున్నా ఒక్క ఇటుకైనా పెట్టలేదు. దీని నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.83 కోట్లు మంజూరు చేసింది. 2023 అక్టో బర్లో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు మొదలు కాలేదు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మూడేండ్లు పూర్తవుతున్నా దాని ముచ్చటే మరిచింది. పట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు: ఉమ్మడి జిల్లాలోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపో వడంతో హనుమకొండ బస్టేషన్ కొత్త భవన నిర్మాణ పనులు మొదలు కావడంలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేసే విషయంలోనూ కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తు న్నది. అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు లేదు. పాత పనులను పూర్తి చేసేందుకు మంజూరైన నిధులను విడుదల చేయడం లేదు. లక్షల మంది ప్రయాణికులతో కిక్కిరిసిపోయే హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుతం దయనీయంగా ఉన్నది. ఎలాంటి వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మహిళా ప్రయాణికులు అవస్థలు చెప్పలేని విధంగా ఉన్నా యి. టాయిలెట్స్ వసతి లేదు. తాగునీరు అసలే ఉండడంలేదు. పండుగ సమయాల్లో రోజువారీ కంటే రెట్టింపు సంఖ్యలో ప్రయాణికులు వస్తుం టారు. బస్సుల కోసం నిల్చునేందుకు వారికి స్థలం సరిపోవడం లేదు. శిథి లావస్థలో ఉన్న ప్రస్తుత భవనానికి మరమ్మతులు చేసినా ఉపయోగం ఉండ దని, కొత్తది నిర్మిస్తేనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని అధికారులు చెబుతున్నారు. వాటి నిర్మాణ పనులు



అస్సలు మొదలు కావడంలేదు. రద్దీ ఫుల్.. వసతులు నిల్: హనుమకొండ బస్ స్టేషన్ ప్రస్తుత భవనం 1974లో ప్రారంభ మైంది. 16 ఎకరాల విస్తీర్ణం ఉన్నా భవనం చిన్నగా ఉండడంతో రద్దీకి అనుగుణంగా వసతులు లేవు. 1990లో మరో కొత్త భవనాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ప్రయాణికులు వేల రెట్లు, వందల బస్సులు పెరి గాయి. పార్కింగ్ సౌకర్యం లేదు. ప్రస్తుత భవనం పెచ్చు లూడి శిథిలావస్థలో ఉన్నది. ఇక్కడి నుంచి ప్రతి రోజూ 1500 బస్సులు వేల సర్వీసులతో 3 లక్షల మంది ప్రయా ణిస్తుంటారు. పండుగ సీజన్లు? సోమవారం, శనివా రాల్లో 350 బస్సులు నడుస్తున్నాయి. రోజురోజుకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నది. వరంగల్-హైదరా బాద్ రూట్లో బస్సులు సరిపోకపోవడంతో వందల ప్రైవేటు వాహనాల్లో ప్రయాణికులు వెళ్తుంటారు. రద్దీ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక వసతు లతో బస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.85 కోట్లు మంజూరు చేసింది. స్మార్ట్ సిటీలో భాగంగా హనుమకొండ బస్టాండు కొత్త భవనం నిర్మించేలా ఆర్టీసీ ప్రతి పాదనలు సిద్ధం చేసింది. ఆ తర్వాత దీన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించింది. కొత్త భవన నిర్మాణ పనులను పట్టించుకోవడం లేదు. వసతుల లేమితో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

హైదరాబాద్ లో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్



హైదరాబాద్, , (న్యూస్ పల్స్) : హైదరాబాద్‌లో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి మరో కీలక చర్యకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలోనే నిర్మాణ పనులు, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగించేలా 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) యోచిస్తోంది. ఇందులో భాగంగా కోకాపేటలో ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశాలను జలమండలి పరిశీలిస్తోంది. ఈ ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే తాగడానికి ఉపయోగించే నీటిని ఇతర పనులకు వినియోగించాల్సిన అవసరం తగ్గనుంది.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను పరిశీలించి.. పరీక్షలు నిర్వహించే విధానం, పాటిస్తున్న ప్రమాణాలు, ఫలితాలను నవోదు చేసే ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని ఇతర అవసరాలకు సరఫరా చేయాలంటే దాని నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని.. నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించాలని అశోక్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జలమండలి అధికారులతో పాటు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీఎన్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో వనిచేయాలని సూచించారు.నీటి నాణ్యతకు సంబంధించిన పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నేరుగా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పరీక్షల వివరాలు పారదర్శకంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులో ఉండేలా రికార్డులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల నీటి నాణ్యతపై పర్యవేక్షణ మెరుగుపడటంతో పాటు సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే విధానంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటి నింపే పరిమితులను నిర్ణయించాలని అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఒక్కో ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారు.. దాని సామర్థ్యం ఎంత.. వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ట్యాంకర్లలో నిర్దిష్ట పరిమితికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా మిగిలే నీటిని వృథా చేయకుండా సంబంధిత చెరువుకు మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.శుద్ధి చేసిన నీటిని తాగునీటికి ప్రత్యామ్నాయంగా కాకుండా.. తాగడానికి అవసరం లేని పనులకు వినియోగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జలమండలి అధికారులు చెబుతున్నారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, పార్కులు, తోటల నిర్వహణ వంటి అవసరాలకు ఉపయోగించేలా నగరవ్రజలను ప్రోత్సహించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో తాగునీరు వినియోగించే సందర్భాలు తగ్గితే నగరంలోని తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు.అయితే.. ఈ శుద్ధి చేసిన నీటిని ఏయే అవసరాలకు ఎంత పరిమాణంలో సరఫరా చేయాలన్నది నాణ్యత ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జలమండలి స్పష్టం చేసింది. కోకాపేటలో గ్రీన్ వాటర్ కేంద్రం ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన కొనసాగుతుండగా.. దాని ఏర్పాటు, అమలు తేదీ, సరఫరా సామర్థ్యంపై అధికారికంగా మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది.

4 ప్రభుత్వ బ్యాంకుల్లో కేంద్రం వాటా విక్రయం

ముంబై, , (న్యూస్ పల్స్) : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇటీవల పలు ప్రభుత్వ సంస్థల్లో క్రమంగా వాటాల్ని విక్రయిస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియలో వాటాల అమ్మకం చేపడుతోంది. ఇటీవల ఐడీబీఐ బ్యాంకులో సుమారు 60.72 శాతం వాటాను కెనడా సంస్థకు విక్రయించే ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికీ పలు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల్లో మెజార్టీ వాటా ఉంది. అయితే మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం పబ్లిక్ షేర్ హోల్డింగ్ కనీసం 25 శాతం ఉండాలి. దీంతో 75 శాతానికిపైగా తమ వాటా ఉన్న సంస్థల్లో కేంద్రం క్రమంగా వాటాల్ని విక్రయిస్తూ వస్తోంది. ఒకవైపు ఈ నిబంధనకు తోడు నిధులు సమీకరించాలన్న లక్ష్యంతో మరికొన్ని సంస్థల్లోనూ వాటాల విక్రయం కోసం ఆఫర్ ఫర్ సేల్ నిర్వహిస్తూ వస్తోంది. ఈ ఏడాదిలో ఎల్ఐసీ సహా బీహెచ్ఈఎల్, ఇండియా, జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, కోల్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇలా పలు ప్రభుత్వ సంస్థల్లో వాటాల్ని విక్రయించింది. కొద్ది రోజుల కిందట ప్రైవేట్ బ్యాంక్ ఐడీబీఐ బ్యాంకులోనూ కేంద్రం, ఎల్ఐసీ కలిసి 60.72 శాతం వాటాను కెనడా సంస్థకు విక్రయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దీంతో ఇప్పుడు ఇతర ప్రభుత్వ బ్యాంకుల్లో వాటా విక్రయం సహా బ్యాంకుల ప్రైవేటీకరణ అంశం తెరపైకి వచ్చింది.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కేంద్రం ప్రస్తుతం 4 ప్రభుత్వ రంగ బ్యాంకులు- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూకో బ్యాంకు, పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల్లో తమ వాటాను విక్రయించి 75 శాతం దిగువకు చేర్చాలని భావిస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ బ్యాంకుల విలీనం లేదా ప్రైవేటీకరణ అంశాలపైనా పనిచేస్తుందని తెలుస్తోంది. మరో 2 బ్యాంకుల్ని ప్రైవేటీకరించనున్నట్లు, ఆ దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు ఈ వ్యవహారం గురించి తెలిసిన వ్యక్తుల్ని ఉటంకిస్తూ మింట్ పత్రిక రిపోర్ట్ వస్తున్నాయి.2021-22 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఈ విలీనాలు, బ్యాంకుల ప్రైవేటీకరణను ప్రస్తావించింది. ఐడీబీఐ బ్యాంకు కాకుండా, మరో రెండు ప్రభుత్వ బ్యాంకులు, సాధారణ ఇన్సూరెన్స్ కంపెనీని ప్రైవేటీకరించాలని చూస్తున్నట్లు ప్రకటించింది. ఆ దిశగానే ఇప్పుడు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఏ బ్యాంకుల్ని విలీనం చేస్తుంది, ఏ బ్యాంకుల్ని ప్రైవేటీకరించాలని చూస్తోంది అనే వివరాలు స్పష్టంగా తెలియరాలేదు. నీతి ఆయోగ్ మాత్రం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుల్ని ప్రైవేటీకరించడానికి షార్ట్ లిస్ట్ చేసినట్లు సమాచారం.ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి 92.44 శాతం వాటా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో 2.17 శాతం వాటా విక్రయించి రూ. 1419 కోట్లు సమీకరించింది.సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 81.19 శాతం వాటాను కేంద్రం కలిగి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 8.08 శాతం వాటాను విక్రయించి సుమారు రూ. 2666 కోట్లు సేకరించింది.యూకో బ్యాంకులో 90.95 శాతం వాటా ప్రభుత్వానిదే.పంజాబ్ అండ్ సింద్ బ్యాంకు విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం 93.85 శాతం వాటా కలిగి ఉంది.ఇక్కడ ఇంకా చాలానే ప్రతిపాదనలు ఉన్నాయి. ప్రభుత్వ బ్యాంకులు 10కిపైగా ఉండగా, పలు చిన్న బ్యాంకుల్ని విలీనం చేసి దేశంలో 2-3 లేదా పెద్ద బ్యాంకుల్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కూడా తెలుస్తోంది. ఇందులో భాగంగానే తొలుత రాబోయే ఏడాదిలోగా పైన నాలుగు బ్యాంకుల్లో కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ 25 శాతం ఉండేలా వాటాల్ని విక్రయించి, ఆ తర్వాత ప్రైవేటీకరణ గురించి ప్లాన్ చేయనున్నట్లు భావిస్తున్నారు.ఐడీబీఐ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం 30.48 శాతం, ఎల్ఐసీ 30.24 శాతం వాటాను విక్రయించనుండగా, మొత్తం 60.72 శాతం వాటాను సుమారు రూ. 53 వేల కోట్లకు విక్రయించనుంది. ఈ ప్రతిపాదనకు కొద్ది రోజుల కిందటే కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ కూడా వచ్చింది. కెనడాలోని ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్ పూర్తి స్థాయి అనుబంధ సంస్థ కెనడా ఇంక్‌కు విక్రయించనుంది. అప్పుడు మెజార్టీ వాటా ఆ సంస్థదే అవుతుంది. వాటా విక్రయం తర్వాత కూడా ఎల్ఐసీకి సుమారు 19 శాతం వాటా ఉంది

గడ్డిపోతారం పారిశ్రామికవాడ ప్రమాదంపై హరీశ్‌రావు ఫైర్

-మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

సంగారెడ్డి : జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరాక రసాయన పరిశ్రమలో గ్యాస్ లీక్ అయి ఇద్దరు కార్మికులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని హరీశ్‌రావు అన్నారు. నాడు సిగాచి.. నేడు సరాక పరిశ్రమలో ప్రమాదం. గత చేదు అనుభవాల నుండి ఈ ప్రభుత్వం ఏం నేర్చుకోదా అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం అమాయక కార్మికుల ప్రాణాలను బలితీసుకుంటోందని అన్నారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల అమలు ప్రశ్నార్థకంగా మారగా, అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత వచ్చి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప.. కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించేందుకు మీరు చేస్తున్నదేమిటి అని నిలదీశారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకునేదెప్పుడు అని



కాంగ్రెస్ సర్కార్‌ను హరీశ్‌రావు ప్రశ్నించారు. సరాక పరిశ్రమ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి బాధ్యులైన కంపెనీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా చర్యలు పటిష్టం చేయాలన్నారు. ఉపాధి కోసం వచ్చిన అమాయక కార్మికుల ప్రాణాలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. సిగాచి ఘటనలో ఇంటి పెద్దను కోల్పోయిన 54 మంది కార్మిక కుటుంబాలందరికీ సీఎం స్వయంగా ప్రకటించిన కోటి రూపాయల పరిహారాన్ని ఇప్పటికైనా అందించి మాట నిలుపుకోవాలన్నారు.

రాములమ్మ వ్యూహాత్మక మౌనం

హైదరాబాద్ , , (న్యూస్ పల్స్) : తెలంగాణ రాజకీయాల్లో 'రాములమ్మ' విజయశాంతి పేరు వినపడితేనే ఒక రకమైన పవర్‌ఫుల్ పొలిటికల్ ఇమేజ్, పదునైన వ్యాఖ్యలు గుర్తుకొస్తాయి. వెండితెరపై లేడీ అమితాబ్‌గా ప్రసిద్ధి చెందిన ఆమె, తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రత్యర్థులపై తనదైన శైలిలో సింహగర్జన చేస్తూ వార్తల్లో నిలిచేవారు. బిఆర్ఎస్, బిజెపిలను దాటుకుని 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గూటికి చేరిన విజయశాంతికి.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించి గౌరవించింది. అయితే పదవి దక్కిన తర్వాత కూడా గతంలో కనిపించిన ఆ రాజకీయ దూకుడు, నిరంతర క్షేత్రస్థాయి చురుకుదనం ఇప్పుడు లోపించాయనే చర్చ తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో తీవ్రంగా నడుస్తోంది. 2023 ఎన్నికల సమయానికి ముందు బీజేపి వీడి హస్తం గూటికి వచ్చిన విజయశాంతికి ఎమ్మెల్సీ సీటు దక్కడంపై అప్పట్లో పార్టీలోని కొందరు సీనియర్లు, ఏళ్ల తరబడి పనిచేసిన నేతలు అంతర్గతంగా అసంతృప్తి వ్యక్తం చేశారనే ప్రచారం ఉంది. అయినప్పటికీ అధిష్టానం ఆమెకు ప్రాధాన్యత ఇచ్చి శాసనమండలికి పంపింది. అయితే పదవి లభించిన తర్వాత పార్టీ అధిష్టానం, పీసీసీ సమాయత్తం చేసే కీలక కార్యక్రమాలలో, నిరసనల్లో లేదా ప్రభుత్వ మైలేజ్ ప్రచారాల్లో విజయశాంతి పెద్దగా కనిపించకపోవడం గమనార్హం. పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చే ప్రధాన సభలకు కూడా ఆమె గైర్హాజరవ్వడం వెనుక అంతర్గత అసంతృప్తి ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే విజయశాంతి మౌనం అంటే ఆమె పూర్తిగా రాజకీయాలకు దూరమైనట్లు భావించడానికి వీల్లేదు. పార్టీవేదికలపై నేరుగా మాట్లాడకపోయినప్పటికీ.. సోషల్ మీడియాద్వారా ఆమె నిరంతరం క్రియాశీలకంగానే ఉంటున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, పోలీసు వ్యవస్థలో సవాళ్లు వంటి సున్నితమైన ప్రజా సమస్యలపై ఆమె



స్పందిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ వ్యాఖ్యలు పరోక్షంగా సొంత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకే సూచనలు లేదా ప్రశ్నించే ధోరణిలో ఉండటం కాంగ్రెస్ శ్రేణుల్లో విభిన్న చర్చలకు దారితీస్తోంది.విజయశాంతి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్సీ పాత్రకే పరిమితం కాకుండా, పార్టీలో తనకు తగినంత కార్యనిర్వాహక ప్రాధాన్యత లేదా నిర్ణయాత్మక హోదా దక్కలేదనే భావనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ యంత్రాంగంతో ఆమెకు స్పష్టమైన సమన్వయ లోపం ఉందా, లేక తనకు తానుగా ఒక డిస్టెన్స్ మెయింటెన్ చేస్తున్నారా అనే ప్రశ్నలకు ఇప్పటివరకు అధికారికంగా ఆమె నుంచి సమాధానం రాలేదు. దీంతో ఆమె హాజరు కాకపోవడం వెనుక పెద్దరాజకీయ వ్యూహమే ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ముగింపుగా చెప్పాలంటే.. విజయశాంతి పాటిస్తున్న ఈ నిశ్శబ్దం కేవలం తాత్కాలిక వ్యూహాత్మక విరామమా లేక కాంగ్రెస్ పార్టీ తీరుపై నిశ్శబ్ద నిరసనా అనేది త్వరలోనే తేలనుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను నెలల పాలన పూర్తి చేసుకుని స్థానిక పోరుకు సిద్ధమవుతున్న తరుణంలో.. రాములమ్మ మళ్లీ ఎప్పుడు తన గళాన్ని విప్పుతారు, ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోబోతున్నారు అనేది రానున్న రోజుల్లో స్పష్టత రానుంది.

గజరాత్ ను మించిపోతున్న ఆంధ్రా

విజయవాడ: ఏపీ పోర్టులు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణాతో దేశంలోనే రెండో స్థానంలో నిలిచాయి. నౌకల టర్న్ ఎరౌండ్ సమయం తగ్గించడం, వసతులు మెరుగుపడటంతో గత ఏడాదితో పోలిస్తే సరకు రవాణాలో 12 శాతం పెరుగుదల నమోదైంది. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టులు పూర్తైతే మరో 109 ఎంఎంటీల సామర్థ్యం అదనంగా అందుబాటులోకి వస్తుంది. ఈ లక్ష్యాలు నెరవేరితే నాన్-మేజర్ పోర్టుల సరకు రవాణాలో మొదటి స్థానంలో ఉన్న గుజరాత్‌ను ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దాటేయడం ఖాయంగా కనిపిస్తోంది.సముద్ర వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో దూసుకుపోతోంది. 2025-26 సంవత్సరానికిగానూ రాష్ట్రంలోని పోర్టుల ద్వారా సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఓఓ) సరకు రవాణా జరగడంతో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. నాన్-మేజర్ పోర్టుల కార్గో సామర్థ్యంలో ప్రస్తుతం గుజరాత్ టాప్ 1లో ఉంది.

ఏపీ వ్యూహాత్మక అడుగులతో భవిష్యత్తులో గుజరాత్‌ను వెనక్కి నెట్టి నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా పయనిస్తోందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్ (తాజా లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.2025-26 సంవత్సరానికి పోర్టుల ద్వారా సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణా అయింది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12 శాతం ఎక్కువ. దేశంలో నాన్- మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో గుజరాత్ ప్రథమ స్థానంలో ఉంది. ఏపీ రెండో స్థానంలో నిలిచింది. ఈ వివరాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎన్ రీసెంట్‌గా వెల్లడించింది.విశాఖ మేజర్ పోర్టు నుంచి 91.17 ఎంఎంటీల రవాణా



జరిగింది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే ఇది 10.35 శాతం పెరుగుదల. గతంలో రవాణా కేవలం 82.62 ఎంఎంటీలుగా ఉంది. ఈ ఏడాది రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల ద్వారా 118.83 ఎంఎంటీల రవాణా జరిగింది. నౌకల టర్న్ ఎరౌండ్ టైమ్‌ని తగ్గించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే

ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తుంది.కాగా ప్రస్తుతం విశాఖపట్నం, గంగవరం, కృష్ణపట్నం తదితర పోర్టుల మొత్తం సామర్థ్యం 327.5 ఎంఎంటీలు. అందులో కేవలం 64.12 శాతం మాత్రమే వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాల్సి ఉంది. దీంతోపాటు కొత్తగా నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టుల తొలిదశ పనులు పూర్తయితే అదనంగా మరో 109 ఎంఎంటీల సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది. 2026-27 నాటికి నాన్-మేజర్ పోర్టుల సామర్థ్యాన్ని 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్న ఏపీ మారిటైం పాలసీ లక్ష్యం నెరవేరితే, దేశ కార్గో రవాణాలో గుజరాత్‌కు ఏపీ గట్టి పోటీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

వైసీపీకి అనుకూలంగా ఎబీవీ..!

విజయవాడ (న్యూస్ పల్స్) : మాజీ ఐపీఎస్ అధికారి ఏ బి వెంకటేశ్వరరావు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇటీవల కాలంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. సీనియర్ అధికారిగా ఆయనకు ప్రజా సమస్యల మీద అవగాహన ఉంది. కాకపోతే ఆయన మాట్లాడుతున్న తీరు విచిత్రంగా.. విడ్డూరంగా ఉంది. ఒక ముక్కలో చెప్పాలంటే ఆయన ప్రకటించిన పార్టీ.. వ్యవహరిస్తున్న తీరు అచ్చం ఫ్యాన్ పార్టీ తరహాలోనే ఉన్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానిక ఎన్నికల నేపథ్యంలో విజయవాడ మేయర్ పదవికి ఆయన బరిలోకి దిగారు. ఇది సమయంలో అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో మీడియా ముందు మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడుతున్న మాటలు ఆయన వ్యక్తిత్వాన్ని మరో విధంగా చూపిస్తున్నాయి. వాస్తవానికి విలేకరుల సమావేశంలో చాలా హుందాగా మాట్లాడాల్సిన ఆయన.. తన స్థాయిని తగ్గించుకొని మాట్లాడారు. ఇప్పటివరకు ఒక విశ్రాంతి అధికారిగా ఆయనకు ప్రజల్లో ఉన్న గౌరవం కాస్త తగ్గిపోయింది..ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడిన ఆయన తన భాషను.. తన బాడి లాంగ్వేజ్ ను పూర్తిగా వైసిపికి అనుకూలంగా ప్రదర్శించడం విశేషం. ఒకరకంగా ఆయన మాట్లాడుతున్న ప్రతి మాట తాడేపల్లి ప్యాలస్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ లాగా ఉంది. వైసిపి నాయకులకు ప్రతి సందర్భంలోనూ చంద్రబాబును కించపరచడం అలవాటు. చంద్రబాబు ప్రస్తావన లేకుండా వారు మాట్లాడారు.. ఏబీ వెంకటేశ్వరరావు కూడా అలానే మాట్లాడడం విశేషం. అప్పట్లో వర్షాలు వచ్చినప్పుడు చంద్రబాబు ఇల్లు మునిగిపోయిందని.. ఆ సమయంలో ఆయన బస్సులో ఉన్నారట. వాస్తవానికి వర్షాలు వచ్చినప్పుడు చంద్రబాబు ఇల్లు మునిగిపోలేదు. పైగా వరదలు చోటు చేసుకున్నప్పుడు అందరితోపాటు చంద్రబాబు కూడా బస్సులో ఉన్నారు. ఇలాంటి మాటలు వైసీపీ నాయకులు మాట్లాడుతారు. కాకపోతే ఏబీ వెంకటేశ్వరరావు వైసీపీకి నాయకులను మించిన స్థాయిలో మాట్లాడటం విశేషం. ఇక స్థానిక సంస్థ ఎన్నికలకు సంబంధించి వైసిపి సుప్రీంకోర్టు దాకా వెళ్ళింది. సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరించింది. అయితే వైసిపి తన రాజకీయాలకు అనుకూలంగా మైండ్ గేమ్ ఆడింది. అయితే వైసీపీ చేసిన ట్వీట్ లను ఏబీ వెంకటేశ్వరరావు తన ఖాతాలో రీ ట్వీట్ చేయడం విశేషం.రాజకీయాల్లో ఎవరికైనా సరే ఒక గెస్ట్ ఆఫ్ హానర్ అనేది ఉంటుంది. దాని ప్రదర్శించాలి కూడా. వైసీపీ అధికారంలో ఉ



న్నప్పుడు ఏ బి వెంకటేశ్వరరావు ను సర్వీస్ నుంచి సస్పెండ్ చేసింది. పెన్షన్ నిలిపివేసింది. తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టింది. ఆ సమయంలో ఆయనకు టిడిపి అండగా నిలిచింది. న్యాయపోరాటం జరుగుతున్నప్పుడు నైతిక స్థయిర్యాన్ని అందించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే ఏబీ వెంకటేశ్వరరావు సర్వీసు వివాదాలను పరిష్కరించింది. బకాయిలను విప్పించింది. ఆయన స్థాయికి తగ్గట్టుగా నామినేటెడ్ పోస్ట్ కూడా ఇచ్చింది.. అయితే ఇంతటితో ఏబి వెంకటేశ్వరరావు సంతృప్తి పడలేదు. అధికార దాహం ఆయనను నిలవనీయలేదు. పైగా అత్యాశతో ఆయన ఇంకా పెద్ద పదవి కావాలని కోరుకున్నారు. నామినేటెడ్ పదవిని కూడా వదులుకొని చివరికి ఇలా స్థాయిని తగ్గించుకున్నారు. నమ్మిన వారికి వెన్నుపోటు పొడిచే విధానాన్ని ఆయన అడుగడుగునా చాటుకుంటున్నారు..ఇక ఏ బి గతాన్ని ఒకసారి పరిశీలిస్తే.. చంద్రబాబును రాజకీయంగా ఇబ్బంది పెట్టే వ్యవహారాలను అనేకం సాగించారు. 2019 ఎన్నికలకు ముందు రాష్ట్రానికి సంబంధించి ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఏబీ ఉన్నారు. ఆ సమయంలో వివేకానంద రెడ్డి హత్య కేసు జరిగినప్పుడు.. ఎలాంటి ఇంటలిజెన్స్ ఉపయోగించారు ఇప్పటికే తెలియదు. నాటి ఘటనను గుండెపోటుగా చిత్రీకరించి వైసిపి ఆడిన పొలిటికల్ గేమ్ ను అంచనా వేయడంలో ఏబి అట్టర్ ఫ్లాప్ అయ్యారు. ఆయన నిర్లక్ష్యం వల్ల చంద్రబాబు తలవంచుకోవలసి వచ్చింది. డిఫెన్స్ మోడ్ లో పడాల్సి వచ్చింది. అయినప్పటికీ చంద్రబాబు ఎటువంటి కక్ష సాధింపులకు దిగలేదు. ఏబి కి అగ్ర తాంబూలం అందించారు. అటువంటి ఏబి ఇప్పుడు పొలిటికల్ లబ్ధి కోసం చంద్రబాబు ప్రభుత్వం మీద ఈ స్థాయిలో విషం చిమ్మడం విశేషం.

తిరుమలలో సగానికి తగ్గిన నీటి నిల్వలు!

తిరుమల : తిరుమలలో నీటి అవసరాలను తీర్చేందుకు పాపవినాశనం, గోగర్భం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు ఉన్నాయి. ఈ ఐదు రిజర్వాయర్లలో కలిపి 21.60 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగించగా.. 40.08 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా నిల్వ ఉందని టీటీడీ తెలిపింది. దీంతో తిరుమల ముఖ్యమైన ఐదు జలాశయాల్లో 61.68 లక్షల గ్యాలన్ల నీటి పెరుగుదల ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోంది.. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో నీళ్ల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు. తిరుమల నీటి అవసరాల కోసం కొన్ని జలాశయాలు ఉన్నాయి.. తిరుమలలో పాపవినాశనం, గోగర్భం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి.. వీటిలో నీటిమట్టం గురించి టీటీడీ స్పష్టత ఇచ్చింది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో శుక్రవారం వరకు మొత్తం 61.68 లక్షల గ్యాలన్ల నీటి మట్టం పెరిగిందని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఐదు జలాశయాల్లో కలిపి 21.60 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగించగా, 40.08 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా నిల్వ ఉందని తెలిపారు.పాపవినాశనం డ్యామ్ నిల్వ సామర్థ్యం 5,240.00 లక్షల గ్యాలన్లు కాగా.. అంతకముందు 2,667.39 లక్షల గ్యాలన్లు ఉంటే.. ప్రస్తుత నిల్వ 2,688.35 లక్షల గ్యాలన్లకు పెరిగింది.. పెరిగిన నీరు 20.96 లక్షల గ్యాలన్లుగా ఉంది. వినియోగం 14.10 లక్షల గ్యాలన్లు ఉంది.. మిగులు నీరు 6.86 లక్షల గ్యాలన్లుగా ఉంది. గోగర్భం డ్యామ్ నిల్వ సామర్థ్యం 2,833.10 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 499.06



లక్షల గ్యాలన్లు ఉన్నాయి.. ప్రస్తుత నిల్వ 508.31 లక్షల గ్యాలన్లుగా ఉంది.. పెరిగిన నీరు 9.25 లక్షల గ్యాలన్లు కాగా, వినియోగం 7.50 లక్షల గ్యాలన్లుగా ఉంది.. మిగులు నీరు 1.75 లక్షల గ్యాలన్లు.ఆకాశగంగ డ్యామ్‌లో నిల్వ సామర్థ్యం 685.00 లక్షల గ్యాలన్లు ఉంటే.. గత రోజు నిల్వ 24.07 లక్షల గ్యాలన్లుగా ఉందని తెలిపారు. ప్రస్తుత నిల్వ 30.40 లక్షల గ్యాలన్లు కాగా.. పెరిగిన నీరు 6.33 లక్షల గ్యాలన్లు.. వినియోగం 0.00 లక్షల గ్యాలన్లు.. మిగులు నీరు 6.33 లక్షల గ్యాలన్లుగా ఉంది. కుమారధార డ్యామ్ నిల్వ సామర్థ్యం 4,259.01 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 338.84 లక్షల గ్యాలన్లుగా ఉంది. ప్రస్తుత నిల్వ 363.98 లక్షల గ్యాలన్లు కాగా.. పెరిగిన నీరు 25.14 లక్షల గ్యాలన్లుగా ఉంది. వినియోగం 0 గ్యాలన్లు కాగా.. మిగులు నీరు 25.14 లక్షల గ్యాలన్లుగా ఉంది. పసుపుధార డ్యామ్ నిల్వ సామర్థ్యం 1,287.54 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 24.38 లక్షల గ్యాలన్లుగా ఉంది.

కోటియాలో కొత్త పంచాయితీ



శ్రీకాకుళం, (న్యూస్ పల్స్) : ఆంధ్రప్రదేశ్ - ఒడిశా రాష్ట్రాల సరిహద్దుల్లోని కోటియా సరిహద్దు పంచాయతీ సరికొత్త రాజకీయ, సామాజిక ఆందోళనలకు వేదికగా మారింది. కోటియా పరిధిలోని గ్రామాల్లో ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సమాయత్తమవుతున్నట్లు చేసిన ప్రకటనతో సరిహద్దులో మళ్లీ ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒడిశాకు చెందిన పలు రాజకీయ పార్టీలు, స్థానిక గిరిజన సంఘాలు ఏపీ ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఆంధ్రా గో బ్యాక్ నినాదాలతో హోరెత్తిస్తున్నాయి. ఈ పరిణామంపై ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ మనుగడకు ఏపీలోని చంద్రబాబు నాయకత్వంలోని అధికార టీడీపీ మద్దతు కీలకంగా మారడం వల్లే, ఒడిశాలోని ప్రస్తుత బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్ర సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతూ మౌనం వహిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.అసలు ఈ సరిహద్దు పోరుకు మూలాలు స్వాతంత్ర్యానికి పూర్వమే బలంగా పడ్డాయి. 1936లో దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఒడిశా ఏర్పాటైనప్పుడు.. పూర్వపు జైపూర్ జమిందారీ, కొరాపుట్ పరిధిలోని పొట్టంగి తాలూకా కింద ఉన్న కోటియా ప్రాంతం తమదేనని ఒడిశా ప్రతిపాదిస్తోంది. అయితే, 1953లో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడివడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన సమయం నుంచి.. 28 గ్రామాలున్న ఈ కోటియా పంచాయతీలోని 21 గ్రామాలు తమ పరిధిలోని విజయనగరం ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు తాలూకా కిందకే వస్తాయని ఆంధ్రప్రదేశ్ బలంగా వాదిస్తోంది. ఈ వివాదం దశాబ్దాలుగా తేలకపోవడంతో 1968లోనే ఇరు రాష్ట్రాలు సుప్రంకోర్టు గడప తొక్కాల్సి వచ్చింది.క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలిస్తే.. కోటియా గ్రామాలపై ఆంధ్రప్రదేశ్ మొదటి నుంచీ పక్కా అధికారిక , ల్యాండ్ రికార్డుల ఆధారాలతో వాదిస్తూ వస్తోంది. ఈ గ్రామాల్లో నివసించే మెజారిటీ ప్రజలు తెలుగు భాషతో పాటు స్థానిక గిరిజన మాండలికాలు మాట్లాడటం ఏపీకి సానుకూలాంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏపీ అధికారికంగా వారికి రేషన్ కార్డులు, ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు ఇస్తూ, విద్యుత్, రహదారుల నిర్మాణంతో పాటు సంక్షేమ పథకాలను చేరవేస్తోంది. సాలూరు అసెంబ్లీ, అరకు లోక్‌సభ స్థానాల పరిధిలోనే ఓటింగ్ నిర్వహిస్తోంది. ప్రజాస్వామ్యంలో స్థానిక గిరిజనుల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కాపాడటం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని ఏపీ అధికారులు స్పష్టం చేస్తున్నారు.1968లో దాఖలైన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ఇరు రాష్ట్రాలను యథాతథ స్థితి పాటించాలని ఆదేశించింది. అనంతరం 2006లో తుది తీర్పునిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దుల విభజన అంశం న్యాయస్థానాల పరిధిలోనిది కాదని, పార్లమెంట్ మాత్రమే చట్టం ద్వారా తేల్చాలని స్పష్టం చేసింది. అయినప్పటికీ, 2021లో ఏపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించగా ఒడిశా సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేసింది. ఆ తర్వాత ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలు, సంయుక్త కమిటీల ఏర్పాటు , ఇటీవల ఒడిశా నియమించిన 16 మంది సభ్యుల కోటియా కమిటీ అధ్యయనాలు జరిగినప్పటికీ సమస్య మాత్రం మొదటికొచ్చింది.ప్రస్తుతం కోటియా పంచాయతీ గిరిజనుల జీవితం రెండు రాష్ట్రాల ద్వంద్వ పాలన మధ్య నలిగిపోతోంది. ఇక్కడి ప్రజలు ఏపీ, ఒడిశా రెండు ప్రభుత్వాల నుంచి రేషన్, పింఛన్లు, ఇళ్లు పొందుతూ రెండు రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఓట్లు వేస్తున్నారు. ఒకరి కంటే మరొకరు ఎక్కువ సంక్షేమాన్ని అందిస్తామంటూ ఇరు రాష్ట్రాల అధికారులు పోటీ పడుతున్నప్పటికీ, సరిహద్దు వివాదం వల్ల శాశ్వత అభివృద్ధి పనులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన ఇక్కడ మూలపడిపోతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ఈ సెంటిమెంట్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం పరిపాటిగా మారింది. రాజకీయ విమర్శలు, ప్రాంతీయ సెంటిమెంట్లను పక్కనబెట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది.

అందుబాటులోకి వందే భారత్ ట్రైన్స్..




అనంతపురం, (న్యూస్ పల్స్) : దేశీయ రైల్వే రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సిరీస్‌లో స్లీపర్ వెర్షన్ అందుబాటులోకి వస్తుండటంతో ప్రయాణికుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది జనవరిలో ప్రధాని మోదీ హౌరా-గువహతి మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలునుప్రారంభించగా, ఇప్పుడు ఏపీ ప్రజలకు కూడా ఈ లగ్జరీ ప్రయాణ సదుపాయం అందుబాటులోకి రానుంది. దసరా పండుగ సందర్భంగా ముంబై, బెంగళూరు నగరాల మధ్య నడిచే ఈ ప్రతిష్టాత్మక రైలు ఏపీ మీదుగా రాకపోకలు సాగించనుండటంతో రాయలసీమ ప్రాంత వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.బెంగళూరు నుంచి ముంబై మధ్య 1,118 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేసే ఈ రైలు ప్రయాణ సమయాన్ని 20 గంటల నుంచి 16 గంటలకు తగ్గించనుంది. ఏపీలోని ధర్మవరం, అనంతపురం, గుంతకల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలుకు స్టాపేజ్ కల్పించారు. దీనివల్ల ఐటీ ఉద్యోగులు, వ్యాపారులు బెంగళూరు, ముంబై నగరాలకు వేగంగా చేరుకోవడానికి వీలు కలుగుతుంది. ప్రతిపాదిత వేళల ప్రకారం బెంగళూరులో రాత్రి 7.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.55 గంటలకు ముంబై చేరుకుంటుంది.మ్యాప్‌లు చూడండివిమానం తరహాలోనే అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు ఈ వందే భారత్ స్లీపర్ రైలు సొంతం. ఇందులో సెన్సార్ ఆటోమేటిక్ డోర్లు, సీసీటీవీ కెమెరాలు, అత్యవసర టాక్ బ్యాక్ సిస్టమ్స్, పవర్ సప్లై కోసం యూఎస్‌బీ ఛార్జింగ్ పాయింట్లు, అధునాతన 'కవచ్' రక్షణ వ్యవస్థ అందుబాటులో ఉన్నాయి. ఈ మార్గంలో టికెట్ ధర సుమారు రూ. 3,000 వరకు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తుండగా, పూర్తి వివరాలను రైల్వే శాఖ త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.

ఏపీలో కొత్త పార్టీకి స్పేస్ ఉందా..?

విజయవాడ: ఏపీ రాజకీయం ఎప్పుడూ వేడిమీదే ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఏపీ పొలిటికల్ స్క్రీన్‌పై సరికొత్త ట్రెండ్ కనిపిస్తోంది. జడ శ్రవణ్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ విజయకుమార్, బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్, మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ ఎం. నాగేశ్వరరావు, కేకే సర్వేస్ కొండేటి కిరణ్.. చివరికి వైఎస్సార్‌సీపీ నుంచి దూరమైన రాజ్యసభ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వరకు కొత్త రాజకీయ వేదికలు, పార్టీలు లేదా స్వతంత్ర రాజకీయం వైపు ప్రయాణిస్తుండటం చర్చనీయాంశమవుతోంది. అసలు ఏపీలో రాజకీయం అంటే అంత సింపుల్ అయిపోయిందా? ప్రెస్ మీట్లు పెట్టడం, జెండా ఎగరేయడం, కొత్త పార్టీ అని ప్రకటించేయడం ఇంత సులువైన వ్యవహారమా? అనే ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. కొత్త పార్టీల స్థాపన వెనుక ప్రధానంగా మూడే మూడు అంశాలు కనిపిస్తున్నాయి. మొదటిది రిటైర్మెంట్ పొలిటికల్ అంబిషన్ , రెండోది సామాజిక వర్గాల ఆత్మగౌరవ పోరాటాలు , మూడోది ప్రధాన పార్టీల్లో అవకాశాలు దక్కక సొంత దుకాణం తెరవడం! కానీ, క్షేత్రస్థాయిలో ఒక రాజకీయ పార్టీని స్థాపించి, దానిని జిల్లాల వారీగా, మండలాల వారీగా కేడర్‌తో నిర్మించడం, భారీ ఎత్తున ఎన్నికల వ్యయాన్ని తట్టుకోవడం ఎంత సంక్లిష్టమైన విషయమో ఈ కొత్త నేతలు గుర్తించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. కేవలం టివి డిబేట్లు, సోషల్ మీడియా క్లిప్పింగులతో ఎన్నికల్లో నెగ్గుకురావచ్చనే భ్రమలోనే ఈ కొత్త పార్టీల హడావుడి సాగుతోంది.ఇక అసలైన ప్రశ్నకు వస్తే.. ఈ కొత్త రాజకీయ వేదికల్లో ఒక్కటైనా ప్రధాన పార్టీలైన తెలుగుదేశం , వైఎస్సార్‌సీపీ లేదా కూటమిలో భాగమైన జనసేన ఓటు బ్యాంకును చీల్చగలదా? దీనికి సమాధానం ఖచ్చితంగా లేదు అనే వస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖాముఖి రాజకీయాలకు అలవాటుపడిన రాష్ట్రం. ఇక్కడ ఓటరు చాలా స్పష్టంగా అధికార-ప్రతిపక్షాల మధ్యే తన తీర్పును విభజిస్తాడు. గతంలో విపరీతమైన ప్రజాదరణ ఉన్న సినీ గ్లామర్, భారీ నిధులు ఉన్న చిరంజీవి , సుదీర్ఘకాలం పోరాడిన పవన్ కళ్యాణ్ (కూడా ఓటు బ్యాంకును సీట్లుగా మార్చడానికి తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అటువంటిది ఎటువంటి కేడర్, స్పష్టమైన సిద్ధాంతం లేని ఈ చిన్న పార్టీలు ప్రధాన పార్టీల గట్టి ఓటు బ్యాంకును కదిలించడం దాదాపు అసాధ్యం.జడ శ్రవణ్ లేదా రామచంద్ర యాదవ్ వంటి నేతలు బిసి, దళిత సామాజిక వర్గాల ఓట్లను ప్రభావితం చేస్తామని ప్రకటిస్తున్నప్పటికీ, ఆయా సామాజిక వర్గాలు ఇప్పటికే సంక్షేమ పథకాలు, పొలిటికల్ రిజర్వేషన్ల ప్రాతిపదికన టీడీపీ-వైఎస్సార్‌సీపీల మధ్య స్పష్టంగా చీలిపోయి ఉన్నాయి. అలాగే రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులైన ఏబీ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు లేదా సీనియర్ నేత విజయసాయిరెడ్డి వంటి వారు రాజకీయ వేదికలు పెట్టినా.. అవి కేవలం పట్టణ ప్రాంత మేధావులు, మీడియా రచ్చబండలకే పరిమితమవుతాయి తప్ప, గ్రామీణ పోలింగ్ బూత్‌లో ప్రభావం చూపే స్థాయికి వెళ్లలేవు. ఈ పార్టీల వల్ల ప్రధాన పార్టీలకు జరిగే ఒక్కే ఒక్క నష్టం.. ఓట్ల చీలిక ! హోరాహోరీ స్థానాల్లో ఈ చిన్న పార్టీలు లేదా స్వతంత్రులు చీల్చే కొన్ని వందల ఓట్లు ప్రధాన పార్టీల అభ్యర్థుల జాతకాలను తలకిందులు చేసే ప్రమాదం ఉంది. ఉదాహరణకు, బిసివై పార్టీ కొద్దిపాటి ఓట్లను చీల్చినా, అది ఆ నియోజకవర్గంలో గెలిచే అభ్యర్థి మార్జిన్‌పై ప్రభావం చూపుతుంది. అంటే ఇవి ఓడించే లేదా గెలిపించే బలం లేని పార్టీలే కానీ, వోట్ కట్టర్ గా మాత్రమే ఉపయోగపడతాయి.

దేశంలోనే తొలి 'ఎలక్ట్రిక్ ఫిషింగ్ బోట్'

కాకినాడ, , (న్యూస్ పల్స్) : ఆంధ్రప్రదేశ్‌లోని తీరప్రాంత నగరమైన కాకినాడ వేదికగా భారతీయ మత్స్య రంగంలో ఒక నూతన విప్లవానికి శ్రీకారం చుట్టబోతున్నారు. 'సురాస్ వెంచర్స్ లిమిటెడ్' సంస్థ రూపొందించిన దేశంలోనే తొలి ఎలక్ట్రిక్ చేపల వేట పడవ ప్రయోగాత్మక ప్రారంభోత్సవానికి కాకినాడ సిద్ధమైంది. స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ వినూత్న ప్రాజెక్టు, మత్స్యకారులకు డీజిల్ ఖర్చుల భారాన్ని తగ్గించడమే కాకుండా సముద్రంలో కాలుష్యాన్ని నియంత్రించి హరిత సాంకేతికతను మత్స్య రంగానికి పరిచయం చేసే లక్ష్యంతో ముందుకు వచ్చింది.మాజీ మత్స్యశాఖ అదనపు డైరెక్టర్, కంపెనీ టెక్నికల్ డైరెక్టర్ వి.వి. రావు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఎలక్ట్రిక్ పడవ శక్తివంతమైన బ్యాటరీతో నిరంతరాయంగా ఆరు గంటల పాటు సముద్రంలో ప్రయాణించగలదు. రోజువారీ వేటకు వెళ్లే స్థానిక మత్స్యకారులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రయత్నం విజయవంతమైతే, రాబోయే 24 నెలల్లో భారతదేశ వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా తన కార్యకలాపాలను విస్తరించాలని సురాస్ వెంచర్స్ లక్ష్యంగా




పెట్టుకుంది. అంతేకాకుండా, కాకినాడను మెరైన్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, సర్వీసింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలని కంపెనీ భావిస్తోంది.ఎలక్ట్రిక్ బోట్ల వినియోగం వల్ల ఇంధన ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నప్పటికీ, వీటి ప్రాక్టికల్ వినియోగం బ్యాటరీ ఛార్జింగ్ వేగం, సముద్ర వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. తీరప్రాంతాల్లో చార్జింగ్ పాయింట్లు, షోర్-సైడ్ పవర్ సిస్టమ్స్, సాంకేతిక నిర్వహణ సదుపాయాలు ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు విజయానికి అత్యంత కీలకం. ఈ మొదటి ఎలక్ట్రిక్ బోట్ ప్రయోగం విజయవంతమైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

గింజ గింజలో అందం..డయాబెటిస్ కూడా పరార్



ఈ విత్తనాలు చాలా పవర్ఫుల్. మీరు ఈ సీడ్స్ ను కప్పు తిన్నా చాలు. గుండె పని తీరు మెరుగుపడటానికి, ఇంకా కొలెస్ట్రాల్ కూడా ఇది తగ్గిస్తుంది. ఇంకా చర్మ సౌందర్యానికి కూడా ఇది ఎంతో హెల్ప్ చేస్తుంది. విటమిన్ ఇ, ప్రోటీన్లతో శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి. ఈ విత్తనాలు చాలా పవర్ఫుల్. అవి ఏవో కాదు పొద్దుతిరుగుడు విత్తనాలు వీటిని సన్‌ఫ్లవర్ సీడ్స్ అంటారు. ఇవి గుండె ఆరోగ్యం పని తీరు మెరుగుపడటానికి, ఇంకా కొలెస్ట్రాల్ కూడా ఇది తగ్గిస్తుంది. ఇంకా చర్మ సౌందర్యానికి కూడా ఇది ఎంతో హెల్ప్ చేస్తుంది. విటమిన్ ఇ, ప్రోటీన్లతో శరీరానికి కావాల్సిన పోషకాలు ఉంటాయి. గుండె ఆరోగ్యం: ఈ గింజల్లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇంకా ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గించి, గుండె పని తీరును మెరుగుపరుస్తాయి. ఈ రోజుల్లో హార్ట్ ఎటాక్ తో ప్రమాదంలో పడుతున్నారు. అలాంటి వాళ్ళు ఈ గింజలను తినడం అలవాటు చేసుకుంటే చాలు ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందుతారు. రోగనిరోధక శక్తి: విటమిన్ ఇ, సెలీనియం వంటి యాంటీఆక్సిడెంట్లు శరీర ఇమ్యూనిటీని పెంచుతాయి. ఇంకా ఇవి జీర్ణక్రియ పని తీరును కూడా ఇది మెరుగుపరుస్తుంది. ఇంకా దీనిలో ఉండే పీచు పదార్థం జీర్ణ వ్యవస్థను కూడా సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. ఇలాంటి వాళ్ళు కూడా రోజూ కప్పు తింటే చాలు. చర్మం, జుట్టు: దీనిలో విటమిన్ ఇ అందాన్ని పెంచుతుంది. ఇంకా ఈ చర్మం కూడా కాంతివంతంగా మారుతుంది. ఇంకా జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. మీరు నిత్య నూతనంగా కనపడాలంటే ఇవి తింటే చాలు. ఇంకా చెప్పాలంటే ఇది షుగర్ సమస్యకు కూడా ఇది చెక్ పెడుతుంది. కాబట్టి, మీరు ఉదయం తీసుకుంటే చాలు.

నోటి పూత తగ్గడం లేదా?



నోటి పుండ్లు (నోటి పూత) చాలామందికి అప్పుడప్పుడు వస్తుంటాయి. చెంప లేదా నాలుకను అనుకోకుండా కొరుక్కోవడం, వేడి పదార్థాలు తినడం, ఒత్తిడి, ఐరన్, విటమిన్ ఃఽ12, ఫోలేట్ లోపాలు వంటి కారణాలతో ఇవి ఏర్పడవచ్చు. సాధారణంగా నోటి పూత వారం లేదా రెండు వారాల్లో వాటంతట అవే తగ్గిపోతాయి. అయితే అదే పుండు ఎక్కువకాలం కొనసాగితే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వైద్య నిపుణుల ప్రకారం సాధారణ నోటి పుండ్లు ఒకటి నుంచి రెండు వారాల్లో తగ్గిపోతాయి. అయితే రెండు నుంచి మూడు వారాలకంటే ఎక్కువగా పుండు కొనసాగితే దాన్ని వైద్యుడు లేదా దంత వైద్యుడితో పరీక్షించించుకోవాలి. పూత పరిమాణం క్రమంగా పెరగడం, సులభంగా రక్తస్రావం కావడం, అంచులు గట్టిగా లేదా మందంగా మారడం వంటి మార్పులు కనిపిస్తే మరింత జాగ్రత్త అవసరం. ఇలాంటి లక్షణాలు ఉన్నంత మాత్రాన అది క్యాన్సర్ అని అర్థం కాదు. కానీ, కారణాన్ని తెలుసుకోవడానికి వైద్య పరీక్ష అవసరం. నోటి పూత పదేపదే ఒకే ప్రాంతంలో వస్తుంటే దానికి సాధారణ కారణం కూడా ఉండవచ్చు. పదునైన పంటి అంచు, సరిగ్గా సరిపోని డెంటల్ ఫిల్లింగ్ లేదా డెంచర్ వల్ల ఒకే ప్రాంతంలో నిరంతరం రాపిడి ఏర్పడితే పుండు మానకపోవచ్చు. అందువల్ల పుండుకు మందు రాసుకోవడం మాత్రమే కాకుండా, దానికి కారణమవుతున్న రాపిడిని గుర్తించి సరిచేయడం కూడా ముఖ్యమే. నోటి పుండుతో పాటు కొన్ని ఇతర లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించడం మరింత ముఖ్యం. రెండు వారాలకు మించి తగ్గని పుండు, నోటిలో నిరంతర ఎరుపు లేదాతెల్లటి మచ్చ, కారణం తెలియకుండా రక్తస్రావం, నోటిలో లేదా మెడలో గడ్డ, మింగడంలో ఇబ్బంది లేదా నొప్పి, నాలుక కదల్చడంలో ఇబ్బంది, గొంతు బొంగురుపోవడం, నోటిలో తిమ్మిరి, కారణం తెలియకుండా బరువు తగ్గడం. ఈ లక్షణాలు ఉన్నంత మాత్రాన నోటి క్యాన్సర్ ఉందని భావించాల్సిన అవసరం లేదు. అయితే అవి కొనసాగితే వైద్య పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి.

పాప్‌కార్న్ తింటే శరీరంలో ఏం జరుగుతుంది?



ఓ పక్క ఆకలి తీరుస్తూనే మరోపక్క శరీరానికి మేలు చేసే చిరుతిళ్ల జాబితా తీస్తే..అందులో మొక్కజొన్న పాప్‌కార్న్‌దే అగ్రస్థానం. చాలా మంది దీన్ని కాలక్షేపం కోసమో, సినిమా చూస్తూ సరదాగానో నమిలేస్తుంటారు కానీ.. ఇందులో దాగి ఉన్న పోషక విలువలను మాత్రం పెద్దగా పట్టించుకోరు. గుండె ఆరోగ్యాన్ని కాపాడటం నుంచి పేగుల పనితీరును మెరుగుపరచడం దాకా పాప్‌కార్న్ అందించే వైద్యపరమైన ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయి.

సినిమా థియేటర్‌కు వెళ్లినా, ఇంట్లో టీవీ చూస్తూ సేదతీరుతున్నా అందరికీ తక్కున గుర్తొచ్చే మొదటి స్నాక్ కార్న్. అయితే సరైన పద్ధతిలో తయారు చేసుకుని తింటే ఇది శరీరానికి బోలెడన్ని పోషకాలను అందించే అద్భుతమైన ఆరోగ్య సంరక్షణిగా మారుతుందని పోషకాహార నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మొక్కజొన్న గింజలతో తయారయ్యే పాప్‌కార్న్‌లో ఫైబర్, ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్.మక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. జీర్ణవ్యవస్థకు కొండంత అండ: ప్రముఖ వైద్య పరిశోధనా సంస్థ 'క్లీవ్‌ల్యాండ్ క్లినిక్' నివేదికల ప్రకారం.. పాప్‌కార్న్‌లో పీచు పదార్థంసమృద్ధిగా ఉంటుంది.

పెరుగు తింటే జలుబు, దగ్గు వస్తాయా?



వర్షాకాలం ప్రారంభమవగానే ఆహారం విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తుంటారు. ముఖ్యంగా ఈ సమయంలో పెరుగు, మజ్జిగ వంటి పాల ఉత్పత్తులను తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు లేదా కఫం పెరుగుతుందని చాలామంది భావిస్తారు. దీంతో కొందరు వర్షాకాలం మొత్తం పెరుగుకు దూరంగా ఉంటారు. అయితే వర్షాకాలంలో పెరుగు తినడం వల్ల అందరికీ జలుబు, దగ్గు వస్తుందనేది నిజంకాదని నిపుణులు చెబుతున్నారు. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ క్రిటికల్ కేర్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆశిష్ మెహ్రోత్రా ఏం చెబుతున్నారంటే.. వర్షాకాలంలో పెరుగు తినకూడదనే నియమం అందరికీ వర్తించదు. పెరుగు ఎంత తాజాగా ఉంది, ఏ ఉష్ణోగ్రతలో తీసుకుంటున్నారు, వ్యక్తి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పెరుగును ఆహారంలో చేర్చుకోవచ్చని తెలిపారు. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే బాగా చల్లగా ఉన్న పెరుగును తినడం వల్ల కొంతమందికి గొంతులో అసౌకర్యం కలగవచ్చు. ముఖ్యంగా ఇప్పటికే సైనస్, అలర్జీ లేదా తరచుగా జలుబు వంటి సమస్యలు ఉన్నవారిలో చల్లటి ఆహార పదార్థాల వల్ల ఇబ్బంది అనిపించవచ్చు. అయితే పెరుగు నేరుగా జలుబు లేదా దగ్గుకు కారణమవుతుందని చెప్పడానికి ఆధారాలు లేవని నిపుణులు సూచిస్తున్నారు. అందువల్ల వర్షాకాలంలో పెరుగును పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అయితే వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితిని బట్టి జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి శరీరానికి మేలు చేసే సజీవ బ్యాక్టీరియా. ఇవి ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థకు సహాయపడతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవారు కూడా తమ ఆహారంలో తగిన మోతాదులో తాజా పెరుగును చేర్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. సమతుల్య ఆహారంలో భాగంగా పెరుగును తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు కలగవచ్చు. అయితే ఏ ఆహారమైనా మితంగా తీసుకోవడం ముఖ్యం. ఫ్రిజ్ నుంచి తీసిన వెంటనే పెరుగు తినకుండా కొంతసేపు బయట ఉంచి సాధారణ ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత తీసుకోవచ్చు. ఎప్పుడూ తాజాగా ఉన్న పెరుగునే తినాలి. రంగు, వాసన లేదా రుచి మారిన పెరుగును తీసుకోకూడదు. రుచికి తగినంత వేయించిన జీలకర్ర పొడి, నల్ల మిరియాల పొడి లేదా కొద్దిగా ఉప్పు కలుపుకోవచ్చు. పెరుగులో ఎక్కువగా మసాలాలు కలపాల్సిన అవసరం లేదు. పెరుగు తిన్న ప్రతిసారీ గొంతులో మంట, కఫం లేదా ఇతర అసౌకర్యాలు ఎదురైతే దాని వినియోగాన్ని తగ్గించడం మంచిది. అలాగే సైనస్, అలర్జీ వంటి సమస్యలు తరచుగా ఎదురయ్యేవారు తమ ఆరోగ్య పరిస్థితిని బట్టి ఆహారంలో మార్పులు చేసుకోవాలి. పాలు లేదా పాల ఉత్పత్తుల పట్ల అలెర్జీ లేదా అసహనం ఉన్నవారు పెరుగు తీసుకునే ముందు వైద్యుడు లేదా పోషకాహార నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది. కాబట్టి వర్షాకాలంలో పెరుగు తింటే అందరికీ జలుబు, దగ్గు వస్తాయనే అపోహను నమ్మాల్సిన అవసరం లేదు.

మహిళలను బలిచేయకుండా నవ్వించలేరా!



సినిమాల్లో నవ్వులు పంచే కామెడీ జానర్‌పై బాలీవుడ్ నటి ఫాతిమా సనా షేక్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. కామెడీ చిత్రాలకు ఎప్పుడూ మంచి క్రేజ్ ఉంటుందని, కానీ ఇందులో హీరోయిన్లకు మాత్రం ఇప్పటికీ సరైన ప్రాధాన్యత దక్కట్లేదని ఆమె అభిప్రాయపడ్డారు. సినిమాల్లో హీరోయిన్ల నటనను చూపించడానికి పెద్దగా అవకాశం ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫాతిమా మాట్లాడుతూ..

కేవలం కామెడీ సినిమాలు తక్కువగా వస్తున్నాయని మాత్రమే కాకుండా, అసలు మహిళా పాత్రలను రాసే విధానమే సరిగ్గా లేదని స్పష్టం చేశారు. చాలా మూవీస్‌లో అమ్మాయిలను సొంత వ్యక్తిత్వం ఉన్న పాత్రలుగా చూపించకుండా, కేవలం జోకులు వేయడానికి లేదా ఇతరులు నవ్వుకోవడానికి మాత్రమే వాడుకుంటున్నారని అన్నారు. కేవలం అందం మీద, ఇబ్బంది పెట్టే అంశాల మీద జోకులు వేయడమే కామెడీ అనుకుంటున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా మహిళలను ప్రతిదానికీ బలి చేయకుండా కూడా చక్కటి కామెడీ చేయవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ట్రెండ్ మారిపోయి కేవలం థ్రిల్లర్లు, భయపెట్టే డార్క్ సినిమాలే ఎక్కువగా వస్తున్నాయని, హీరోయిన్లకు ఎలాంటి ప్రయోగాలు చేసే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఫాతిమా చెప్పారు. 90ల కాలంలో విద్యాబాలన్, జూహీ చావ్లా, మాధురి దీక్షిత్, ప్రీతి జింటా వంటి నటీమణులు తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు.

'దొంగ నా కొడుకు' రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్



'లిటిల్ హార్ట్స్' సినిమాతో బాక్సాఫీసును షేక్ చేసిన మౌళి తనుజ్, ఇప్పుడు ఏకంగా టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో క్రేజీ ఆఫర్ పట్టేశారు. శ్రీను కంబాల దర్శకత్వంలో రాబోతున్న వినోదాత్మక చిత్రం 'దొంగ నా కొడుకు'తో ఆయన మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. రాబరీ, క్రైమ్, కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. నిజానికి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 4నే థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ, షూటింగ్ పూర్తి కాకపోవడంతో రిలీజ్ డేట్ వాయిదా పడింది. తాజాగా ఈ సినిమా కొత్త విడుదలకు సంబంధించిన తేదీని ప్రకటిస్తూ చిత్ర యూనిట్ సరికొత్త పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఈసారి తన అత్యంత విచిత్రమైన కుటుంబంతో కలిసి, మిమ్మల్ని నవ్వించడానికి అతను వచ్చేస్తున్నాడు' అనే క్యాప్షన్‌తో ఈ చిత్రాన్ని నవంబర్ 13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ పోస్టర్ ద్వారా సినిమాలోని మరో ఆసక్తికరమైన అంశాన్ని కూడా మేకర్స్ బయటపెట్టారు. ఇందులో సీనియర్ నటుడు అలీ.. మౌళికి తండ్రి పాత్రలో కనిపించబోతున్నట్లు స్పష్టం చేశారు. మౌళి, అలీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ థియేటర్లలో ప్రేక్షకులకు కడుపుబ్బా నవ్వులు పంచడం ఖాయమని మేకర్స్ తెలిపారు.

కాపురాలను కూల్చేస్తున్నాయి...

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, నేటితరం జంటల వైవాహిక జీవితాలు, మారుతున్న జీవనశైలిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నేటి డిజిటల్ యుగంలో మనుషుల మధ్య సహనం పూర్తిగా తగ్గిపోయిందని, ఒకరినొకరు అర్థం చేసుకునే టైమ్ ఇవ్వకుండా చిన్న చిన్న కారణాలకే విడిపోవడానికి సిద్ధపడుతుండటం బాధాకరమని కాజల్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ల వాడకం మితిమీరిపోవడం భార్యాభర్తల బంధాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని చెప్పారు. పక్కనే ఉన్న భాగస్వామితో మాట్లాడుకోవడం మానేసి, డిన్నర్ డేట్స్‌కి వెళ్లినా కూడా చేతుల్లో ఫోన్లు పట్టుకుని గంటల తరబడి సోషల్ మీడియాలో స్క్రోలింగ్ చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భార్యాభర్తల మధ్య ఓపెన్ కమ్యూనికేషన్ లేకపోవడం, ఎదుటివారి అభిప్రాయాలను వినే ఓపిక లేకపోవడం వల్లే బంధాలు బలహీనపడి కోర్టులవరకు వెళ్లాల్సి వస్తోందని హెచ్చరించారు. స్మార్ట్‌ఫోన్లే చాలామంది కాపురాలను కూల్చేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే వైవాహిక జీవితం గురించి కూడా కాజల్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను, తన భర్త గౌతమ్ కిచ్లూ ప్రతి వారం కచ్చితంగా ఒకరోజు డిన్నర్ కోసం బయటకు వెళ్తామని తెలిపారు. ఆ సమయంలో ఫోన్‌లను పూర్తిగా పక్కన పడేసి, కేవలం ఒకరితో ఒకరు ప్రశాంతంగా సమయాన్ని గడుపుతామని చెప్పారు. బలమైన అనుబంధానికి గాడ్జెట్లు కాకుండా, మనసు విప్పి మాట్లాడుకోవడమే అసలైన రహస్యం అని ఆమె స్పష్టం చేశారు. కాగా, కాజల్ – గౌతమ్ కిచ్లూ దంపతులు 2020లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. ప్రస్తుతం తల్లి అయ్యాక కూడా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను విజయవంతంగా కొనసాగిస్తూ, వరుస సినిమాలతో కాజల్ దూసుకుపోతున్నారు.



Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com